
# విద్యార్థి వెలుగు

Volume II-Issue X

October 2019




## e. YOU.... మైండ్ మేటర్స్




**"చిరకాలము యెహోవా మందిరములో నేను నివాసము చేసెదను" – రాజైన దావీదు**

ఆంగ్ల సాహిత్యంలో, తత్వశాస్త్రంలో, చరిత్రలో డాక్టరేట్, మతం – సంస్కృతిలో డి.లిట్ పూర్తి చేసి ఎంతో జ్ఞానాన్ని సంపాదించి లయోలా అకాడమీ, హైదరబాద్ ఆంగ్ల శాఖాధ్యక్షులుగా, జె.జె. డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్‌గా, సయాక్స్ విశ్వవిద్యాలయం కో–ఆర్డినేటర్‌గా, సెయింట్ పాల్స్ స్టడీస్ అండ్ రీసర్చ్ సెంటర్ ప్రిన్సిపల్‌గా, ఇమ్మాన్యువల్ బిజినెస్ స్కూల్ ప్రిన్సిపాల్‌గా ఎన్నో బాధ్యతాయుతమైన విధులను నిర్వహించిన ప్రొ.రెవ.డా. మనష్షే పసుపులేటి గారు సెప్టెంబరు 20 తేదీన ప్రభువు సన్నిధికి చేరారు.

ఐదు తరాల నుండి క్రైస్తవ నేపథ్యం కలిగిన కుటుంబంలో జన్మించిన వీరు నాస్తికులు. దేవుని గురించి అవగాహన లేకుండా ఎంత జ్ఞానం సంపాదించినా వ్యర్థమని తెలుసుకుని, దేవుని యొక్క ఉనికిని తెలుసుకోవడమే గొప్ప జ్ఞానమని అర్థం చేసుకున్నారు. దేవుని వ్యక్తిత్వాన్ని గూర్చి అనుభవ పూర్వకంగా తెలుసుకోగలిగారు. క్రీస్తును గురించి తెలుసుకోవడం కాదు కానీ క్రీస్తును తెలుసుకోవడం ముఖ్యమని భావించాడు. రక్షణ, సాక్ష్యం, అనుభవం లేని స్థితిలోనే ఆయన అనేక క్రైస్తవ కార్యక్రమాలను నిర్వహించాడు. కానీ ఒక దినం సాక్ష్యం చెప్పవలసిందిగా కోరినప్పుడు తాను యథార్థంగా రక్షణ పొందలేదనే విషయాన్ని ఒప్పుకున్నారు. పాస్టర్ బి.ఎ.డి. ప్రసాద్ గారు సువార్త చెప్పగా పాపినని ఒప్పుకుని క్రీస్తు ప్రభువును తన సొంత రక్షకునిగా అంగీకరించి రక్షణ పొందారు. రక్షింపబడిన నాటి నుండి తన జీవితం, పరిచర్య దిశ మారింది.

నేషనల్ యుఇయస్ఐ లిటరేచర్ ఇన్‌చార్జిగా బాధ్యతలు వహించారు. యుఇయస్ఐ–ఆం.ప్ర క్యాంపులు, కాన్ఫరెన్స్‌లలో రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించారు.

బైబిల్ లోని చారిత్రక సత్యాలను పరిశోధించుటకు పురావస్తు శాస్త్రంలో కోర్సు చేసారు. పురావస్తు శాస్త్రాధారాలతో 'ఆదియందు' అనే గ్రంథాన్ని ఆవిష్కరించారు. ప్రసంగి, పరమగీతం, యెహెజ్కేలు, దానియేలు, ప్రకటన గ్రంథాలపై వ్యాఖ్యానం వ్రాసారు. పూర్తి బైబిల్ కామెంటరీ వ్రాయలనేది ఆయన ప్రగాఢమైన కోరిక. భారతీయ చరిత్ర, సంస్కృతులపై అనేక గ్రంథాలు వ్రాసారు.

జ్ఞాన సముపార్జనకు కారణం దేవుని కృప అని, గొప్ప వ్యక్తుల గురించి తెలుసుకున్నప్పుడు నాకు ఏమీ తెలయదనే విషయం అర్థం చేసుకున్నాను అంటారు మనష్షేగారు. ఎంత ఎదిగినా ఒదిగే మనస్సు ఆయన సొంతం. అందుకు కారణం సిలువ మరణం పొందునంతగా విధేయత చూపిన వాడై, తన్ను తాను తగ్గించుకున్న క్రీస్తు ప్రభువు. ఆయనను అనుసరించిన ఈ జీవితాలు మనకు ఆదర్శం... అనుసరణీయం.

సహోదరులు మనష్షే గారి జీవితాన్ని బట్టి దేవుని స్తుతిస్తూ వారి కుటుంబం కొరకు ప్రార్థిద్దాం.

**– ఎడిటోరియల్ బోర్డు, యుఇయస్ఐ–టియస్**, హైదరాబాద్, తెలంగాణా రాష్ట్రం.

**October 2019**
**VIDYARTHI VELUGU**
A publication of the UESI-TS Publication Trust

# contents

1. **Winning Mind** మన(సు) పోరాటం 4
2. ఆలోచనా విధానంలో పరిశుద్ధత 6
3. తెరమరుగవుతున్న తెరచిన గృహాలు 10
5. చీకటి నుండి వెలుగులోకి 13
6. మనస్సులో మెదలిన జ్ఞాపకం 14
7. e. You.... మైండ్ మేటర్స్ 16
8. అమెరికా నుండి అలహాబాద్‌కు...... 22
9. Prism 24

## EDITORIAL BOARD

Editor and Publisher:
Mr. Sudhir Kumar Gaddam, Hyderabad.
Managing Editor: Mr. Vijay Prasad, Hyderabad.
Litt. Dept. Secretary: Mr.Nani Babu, Hyderabad.
**Members:**
Dr. Mercy Sujatha, Hyderabad.
Mrs. Ruth Vinay, Rangareddy.
Mr. Michael Fernandez, Hyderabad.
Mr. Simon, Hyderabad.
Mr.Nani Babu, Hyderabad.
Mr. Enoch.Y., Khammam.
Mr. David Bollampalli, Hyderabad.

## UESI-TS Account Details

Account Name: UESI-TS
Bank: State Bank of India
Branch: Barkatpura A/c. No.:35233350086
IFSC code: SBIN0007641
Kindly inform the office after depositing
Ph. 7386598974/ 8074042465

## V V & LITERATURE ACCOUNT DETAILS

Name – **UESI PUBLICATION TRUST**
**A/C NO – 0624101037187**
Bank – Canara Bank
Branch – East Maredpally,Secunderabad
IFSC – CNRB0000624
Kindly inform office or SMS after depositing amount to Cell – 7386598974/ 8074042465
Note:This account is only for VV & Literature Purchases

**November: Spiritual Warfare**
**December: Incarnation**
Note: Please send your write-ups on or before 15th of every month to: editorvv2018@gmail.com




**నా ప్రాణమా, యెహోవాను సన్నుతించుము**
**ఆయన చేసిన ఉపకారములలో దేనిని మరువకుము**
**(కీర్తనలు 103:2)**

దేవుని మహాకృపను బట్టి, ఆయన అనాదికాల సంకల్పం చొప్పున UESI పరిచర్య ప్రారంభించబడి 66వ సంవత్సరంలోకి ప్రవేశించిన ఈ శుభసమయాన దేవునికి వెలలేని స్తుతులు కృతజ్ఞతా హృదయాలతో చెల్లిస్తున్నాము.

ఈ వార్షికోత్సవ సంబరాలను ఎంతో కృతజ్ఞతాపూర్వకంగా ఆనందంతో గద్వాలలో 21వ తేది సెప్టెంబర్ 2019 రోజున జరుపుకున్నాము.

గద్వాల ఇయు మరియు ఇజిఎఫ్‌లోని గ్రాడ్యుయేట్ కుటుంబాలు, విద్యార్థులు, మరికొందరు ఆహ్వానితులు ఆనందంతో పాల్గొని దేవుని స్తుతించి ఆరాధించారు.

♦ సహో॥ రాజేష్ జాతీయ యుఇయస్ఐ పరిచర్య చరిత్రను, గద్వాల యుఇయస్ఐ పరిచర్య చరిత్రను తెలియజేస్తూ తాను యుఇయస్ఐలో ఏ విధంగా రక్షింపబడ్డారో, ఆత్మీయంగా ఎంతగా ఆశీర్వదించబడ్డారో వివరించారు.

♦ సహోదరి సుధామయి భాస్కర్ గారు తాను, తన కుటుంబం యుఇయస్ఐ పరిచర్య ద్వారా ఏ విధంగా ఆశీర్వదించబడ్డారో వివరించారు.

♦ సహో॥ దేవేందర్, గ్రాడ్యుయేట్ హెల్పర్ తాను యుఇయస్ఐ పరిచర్య ద్వారా రక్షింపబడి ఏవిధంగా సంపూర్ణంగా పరిచర్యలోకి వచ్చాడో వివరించారు.

♦ సహో॥ రాములు, వనపర్తి గారు 23వ కీర్తన ద్వారా దేవుని సందేశాన్ని అందించారు.

♦ పాస్టర్ పరంజ్యోతిగారు పరిచర్యను బట్టి దేవుని స్తుతించారు.

ఈ కార్యక్రమంలో సహో॥ ఆగస్టీన్ కుటుంబం, సహో॥ గోపాల్ కుటుంబం, రాధిక గారు, సహో. రాజు, మండల రెవిన్యూ అధికారి గారు, సహో॥ శాస్త్రి, సహో॥ జగదీష్ గారు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

– సహో. రాజేష్, గద్వాల్

# Winning Mind మన(సు) పోరాటం



**– ముఖచిత్ర కథనం**

క్రీస్తు కొరకు జీవించే ప్రతి ఒక్కరి జీవితము ఒక యుద్ధ రంగమని చెప్పక తప్పదు. ఈ యుద్ద రంగములో ప్రతి దినము, ప్రతి క్షణము బహు జాగ్రత్తగా పోరాడుటకు సిద్ధముగా ఉండుటలో ఏ మాత్రం నిర్లక్ష్యముగా ఉన్నా ఓటమి తప్పదు. మనము పోరాడునది శరీరులతో కాదు (ఎఫెసీ 6:12) అన్న సత్యాన్ని మరీ మరీ జ్ఞాపకముంచుకోవాలి. 'It is an invisible war' కనిపించని యుద్ధము. 'It is a battle for your mind'. ఇది చాలా కఠోరమైనది అంతేకాక చాలాసార్లు ఇది అన్యాయమైన యుద్ధము. సాతాను ఎప్పుడు న్యాయంగా ఉండడని మనం ఎప్పటికీ మరువరాదు. పాముల వలే వివేకముగా, పావురముల వలే నిష్కపటముగా (మత్తయి 10:16) పోరాడుటకు ప్రార్థన సహాయం తీసుకోవాలి. కాబట్టి మనస్సు (Mind)కి ప్రత్యేకమైన సాధన, ప్రభువు కోసం గెలవాలనే పౌరుషం, ప్రాణమైనా పెట్టాలనే తెగింపు అవసరం.

ప్రియనేస్తం నీలో అప్పుడప్పుడు మానసిక అనారోగ్యం (Mental illness) పగిలిపోయిన మనస్సు (Broken mind) కలిగి ఉండుటకు కారణం ఏమిటి ? ప్రభువు ఆజ్ఞలకు విధేయత చూపకపోవుటే కదా! పాపంతో పోరాటం ఎల్లప్పుడు మనస్సు (Mind)లో ప్రారంభం అవుతుంది కాబట్టి మన మనస్సులను కాపాడుకొనుటకు, బలపరచుకొనుటకు, రూపాంతరము పొందుదము. Are you ready to fight the battle ahead of you ?

Know your enemy :

మన ప్రధాన శత్రువును, వాని ప్రణాళికను, ప్రయత్నాలను, తెలుసుకొనుట మన బాధ్యత, సాతాను ఈ లోకంలో తన దుష్టరాజ్యాన్ని ఏర్పాటు చేసుకున్నాడు. మానవులను దేవునికి దూరం చేయుటకు అలుపు ఎరుగని కృషి చేస్తున్నాడు. విశ్వాసులను కూడా పడగొట్టుటకు నిర్ణయించుకున్నాడు. దీనికి వాడు ఎంచుకున్న మార్గం మొదటిగా మనస్సు (Mind). మనస్సు యొక్క ప్రభావాలను మనస్సు మీద ప్రయోగిస్తున్నాడు. సాతాను మనం తప్పించుకోలేని బలమైన సంకెళ్ళను ఏర్పాటు చేసి వాని ఉచ్చులోనికి దింపాలని ప్రయత్నిస్తున్నాడు. మనం సాతాను (2 కొరింథీ 2:11) తంత్రములను ఎరుగని వారము కాము. పౌలు గారి మాటలు మరువక దేనికి చింతపడక మనస్సును జాగ్రత్త పరచుకొనుటకు కాచుకొనియుందము.

– దేవుడు మనకు ఇచ్చిన తలాంతులను (Time, Talent & Treasure) దేవుని కోసం కాకుండా తమ స్వార్థపూరిత ప్రయోజనాలకు ఉపయోగించే విధంగా బోధకులను సహితం మోసం చేసే సాతాను నిన్ను నన్ను వదిలిపెడతాడా ? వేటగాని ఉరి నుండి తప్పించే దేవుడు మనల్ని తప్పించుటకు ఎప్పుడూ సిద్ధమే (కీర్త 91:3) కానీ మనస్సులో దేవుని సార్వభౌమాధికారానికి ఎంత శాతం ఒప్పుకున్నాము అన్న దాని మీదే మన విజయం ఆధారపడి ఉంది.

**మనస్సు యుద్ధాన్ని జయించుటకు సూత్రాలు** : Keys to win the battle of our mind

**1. బలమైన దుర్గములను పడగొట్టుట** (Destroying stongholds)

మనం శరీరంతో ఉన్నను మన పోరాటం లోక సంబంధమైనది కాదు. ఈ లోక ధనంతో, రాజకీయాలతో, కవచంతో, మానవ పద్ధతులతో కాదు కాని మన సొంత శక్తితో జయించలేని భయం, అపరాధభావం, అభద్రత, శోధన, అసూయ, ధనాశ, స్వార్థం, అవిధేయత, రాజీపడటం, మొదలగు బలమైన దుర్గాలను దేవుని శక్తితో జయించాలి. (2కొరింథీ 10:3-5)

**2. వినుట, విధేయత, విజయం (యాకోబు 4:7)**
విశ్వాసికి ప్రతిదినం ఎదురయ్యే పరీక్ష 'దేవుని మాట వినుట' కొన్నిసార్లు పైకి విన్నట్లు ఉన్నా మనస్సులో వినలేకపోవుట కొందరి అనుభవంగా ఉంటుంది. దేవుని మాట ఏదైనా, కష్టమైనా వినగలిగితే అదే మనస్సు పోరాట విజయానికి మొదటిమెట్టు విందామా మరి! దేవుని మాట విని, విధేయత చూపి, విజయం సాధించిన విశ్వాస వీరులు మనకు మాదిరి కాదా ? (Heb 2nd Chapter) వారి మాదిరిని అనుసరించుటకు మన అడ్డువచ్చేది ఏమిటి ? 'ఆలస్యంగా చూపిన విధేయత అవిధేయత' అని మరువకుందామా ?

**3. క్రీస్తుకే లోబడే మనస్సు (2 కొరింథీ 10:5)**
మన మనస్సు చాలాసార్లు తిరుగుబాటు చేస్తుంది, ప్రార్థించేటప్పుడు మన ఆలోచనలు ఎటో వెళతాయి కొన్నిసార్లు, మనస్సు మనస్సులా ప్రవర్తించదు. అలాంటప్పుడు మనస్సును దేవునికి లోబరుచుట ఒక్కటే మార్గం ప్రతి ఆలోచనను క్రీస్తుకు చెరపట్టడమే అన్న పౌలు గారి అనుభవం ద్వారా మనస్సుని క్రీస్తు కంట్రోల్‌లోకి తీసుకురాగలము.

**4. ప్రతి ఆలోచనను నమ్మకుండుట**
మన ఆలోచించే ప్రతిదీ మనలో నుండే వచ్చేది కాబట్టి అన్నీ సరియైనవే అనుకుంటాము కాని సాతాను చాలా తప్పుడు, ప్రలోభపెట్టే, నిజమనిపించే, మాయ చేసే, భ్రమపరిచే ఆలోచనలను మన మనస్సులో బలవంతంగా పెడుతుంటాడు. జాగ్రత్త పడుదామా ? ప్రతి క్షణం అనుమానాలు రేకెత్తించే ఆలోచనలు మన మనస్సులో జొప్పిస్తూ ఇది నిజమా ? అంటూ మన విశ్వాసాన్ని మింగాలని సింహంలా తిరుగుతున్నాడు. 1 పేతురు 5:1, అప్రమత్తంగా ఉందామా ?

**5. చెడ్డవిషయాల నుండి మనస్సును కాపాడుకొనుట**
మనం తీసుకునే ఆహారం మూడు రకాలుగా చెప్పవచ్చును.
a) Brain food that makes you smarter
b) Junk food which is simple calories not poison (empty calories)
c) Toxic food which is poison.
అదే విధంగా ఆత్మీయ జీవితాన్ని ప్రభావితం చేసేవి మూడు
మనం చూసేవి (What we see)
మనం వినేవి (What we hear)
మనం అనుమతించేవి (What we allow into our mind)
i) Brain Food దేవుని వాక్యము మరియు దేవుని చిత్తము ఇవి విశ్వాసిని దేవునిలో లోతైన అనుభవం లోనికి నడిపిస్తాయి, ఆత్మకు బలం, ధైర్యం, నిరీక్షణను ఇస్తాయి. కాబట్టి దేవుని వాక్యానికి, ఆయన చిత్తానికి ప్రథమస్థానం ఇద్దామా ?
ii) Junk Food విరామం లేని జీవితశైలి, అలవాటైన కార్యక్రమాలు చాలాసార్లు జీవితంలో అనవసరమైన ప్రోగ్రామ్ ఓరియెంటెడ్ కార్యక్రమాలు, యాంత్రికంగా అనుమతిస్తూంటాము అవి తప్పు విషయాలు కావు కాని ఎక్కువగా ఉపయోగకరములు కావు. (Lawful but more usefull)
iii) Toxic food తప్పుడు మరియు పాపపు విషయాలు (Wrong & Sinful things)
ఇవి విశ్వాసిని పతనానికి నడిపిస్తాయి. సరియైన విషయాలతో మనస్సు నింపుకోమని బైబిల్ చెబుతుంది. 'Let us fill our minds with the right things' దేవునికి నమ్మకస్థులుగా మాత్రమే కాకుండా ఫలించే వారుగా ఉండుటకు ఆయన మనలను పిలిచాడు. Jn 15:16 కాబట్టి మనస్సులోకి అనుమతించే వాటి గురించి దేవునికి లోబడుదామా?

**6. మనస్సును అణచుకొనుట (Control over our mind)**
ప్రపంచంలో మనిషి అదుపు చేయలేనిది మన మనసే అనుటలో అతిశయోక్తి లేదు కాని దేవుని పిల్లలకు ఇది ఆయన కృప ద్వారా సాధ్యమే అనుటలో అసత్యము లేదు. మనకు దేవుడు ఇంద్రియ నిగ్రహం కలిగిన ఆత్మనే ఇచ్చెను అన్న మాట మనకు తప్పక ధైర్యాన్నిస్తుంది. 2 తిమోతి 2:7 మనస్సును కంట్రోల్ చేయకపోతే పాడయిన పురంగా అవుతాము కావున శ్రద్ధ తీసుకుందామా ? (సామె 25:28)

**7. క్రీస్తు మనస్సు కలిగి ఉండుట (ఫిలిప్పీ 2:5)**
ఈ మనస్సు పోరాటంలో సులువుగా చిక్కులు పెట్టు పాపం మీద విజయం సాధించాలంటే మన ఈ జయశీలి, విజయవీరుడు, పాపాన్ని, శోధనను, మనస్సును, మరణాన్ని గెలిచిన క్రీస్తు మనస్సు నీవు నేను కలిగి ఉంటే మన మనస్సు పోరాటం గెలుపు దేవునికి సాధ్యమే.

మన గెలుపుకు కారణమైన మన రక్షకునికి విధేయత, కృతజ్ఞతతో శిరస్సు వంచి ఆరాధించుదామా ?

Remember you are not fighting for victory but from victory, for Jesus Christ has alredy defeated Satan.

**- Warren W.Wiersbe**

**– సహో. రక్షణ్ శీలం, కొత్తగూడెం.**




# ఆలోచనా విధానంలో పరిశుద్ధత

– వాక్యానుసారం

విశ్వాసికి ఆలోచనల్లో పరిశుద్ధత కలిగిఉండటం అనేది దినదినము పోరాటముతో కూడుకున్న ప్రక్రియ. మన దేవునికి ప్రతిక్షణం మన మనస్సులో ఆలోచనలు పుట్టకమునుపే మనం ఏమి ఆలోచిస్తామో తెలుసు. మనం ఆయన సన్నిధిని గ్రహించక చాలాసార్లు సరదా మరియు ఊహాజనితమైన ఆలోచనల్లో సంతోషిస్తూ (విహరిస్తూ) ఉంటాము. మన రహస్య జీవితం మొత్తం మన ఆలోచనలపైనే ఆధారపడి ఉంటుంది. మన జీవితంలో ఏ ఒక్కరూ తొంగి చూడలేని ప్రమాదకరమైన ప్రాంతం మన ఆలోచనా సరళి.

**దేవుని ఆలోచనలు:**

**1. యెషయా 55:8,9**

“నా తలంపులు మీ తలంపులవంటిని కావు మీ త్రోవలు నా త్రోవలవంటిని కావు. ఆకాశములు భూమికిపైన ఎంత యెత్తుగా ఉన్నవో మీ మార్గములకంటె నా మార్గములు మీ తలంపులకంటె నా తలంపులు అంత యెత్తుగా ఉన్నవి.”

**2. యిర్మీయా 32:19**

“ఆలోచన విషయములో నీవే గొప్పవాడవు.” అని యిర్మీయా ప్రార్థన చేయడం చూస్తాము.

**3. కీర్తనలు 40:5**

“యెహోవా నా దేవా, నీవు మా యెడల జరిగించిన ఆశ్చర్యక్రియలును మాయెడల నీకున్న తలంపులును బహు విస్తారములు. వాటిని వివరించి చెప్పెదననుకొంటినా అవి లెక్కకు మించియున్నవి నీకు సాటియైనవాడొకడును లేడు.”

**4. కీర్తనలు 139:17**

“దేవా, నీ తలంపులు నా కెంత ప్రియమైనవి వాటి మొత్తమెంత గొప్పది.”

ఆయన ఆలోచనలు మనకు (మనపట్ల) ఎప్పుడూ 100% సురక్షితమైనవే.

**మనుష్యుల ఆలోచనలు :**

**1. ఆదికాండం 6:5, 6**

నరుల చెడు తనము భూమిమీద గొప్పదనియు, వారి హృదయము యొక్క తలంపులలోని ఊహ అంతయు ఎల్లప్పుడు కేవలము చెడ్డదనియు యెహోవా చూచి తాను భూమి మీద నరులను చేసినందుకు యెహోవా సంతాపము నొంది తన హృదయములో నొచ్చుకొనెను.

**2. కీర్తనలు 94:11**

నరుల ఆలోచనలు వ్యర్థములని యెహోవాకు తెలిసియున్నది.

**3. మార్కు 7:15, 21-23**

లోపలినుండి బయలు వెళ్లునవే మనుష్యుని అపవిత్రునిగా చేయుననెను. లోపలినుండి, అనగా మనుష్యుల హృదయములో నుండి దురాలోచనలును జారత్వములును దొంగతనములును నరహత్యలును వ్యభిచారములును లోభములును చెడుతనములును కృత్రిమమును కామవికారమును మత్సరమును దేవదూషణయు అహంభావమును అవివేకమును వచ్చును. ఈ 13 రకాలైన చెడ్డవన్నియు లోపలినుండియే బయలువెళ్లి, మనుష్యుని అపవిత్ర పరచునని ఆయన చెప్పెను.

**ఉదాహరణ:**

నిర్గమకాండం 2 వ అధ్యాయంలో యోకెబెదు తన కుమారుడు సుందరుడై యుండుట చూచి మూడునెలలు వానిని దాచి, తరువాత ఆమె వాని దాచలేక ఆ పసికందుకొరకు ఒక చక్కని ఆలోచన చేసింది. వాని కొరకు ఒక జమ్ముపెట్టె తీసికొని, దానికి జిగటమన్నును కీలును పూసి, అందులో ఆ పిల్లవానిని పెట్టి యేటియొద్దున జమ్ములో దానిని ఉంచెను. ఫరో కుమార్తె స్నానము చేయుటకు ఏటికి వచ్చినప్పుడు, ఆ పిల్లవాని అక్క ఆమెతో ఈ పిల్లవాని పెంచుటకు ఒక దాదిని తీసుకువచ్చెదనని చెప్పి, ఆమె తల్లిని పిలుచుకుని వచ్చెను. ఆ విధంగా బాలుడైన మోషే ప్రాణాన్ని కాపాడటానికి, దాసుడుగా పెరగవలసిన మోషే అంతఃపురంలో పెరగడానికి, అతని తల్లియైన యోకెబెదు చేసిన తెలివిగల ఆలోచన మరియు అతని అక్కకు వచ్చిన చిన్ని ఆలోచన దేవునికి మోషే పట్ల ఉన్న ఉద్దేశ్యం నెరవేరడానికి దోహదపడింది.

**దైవగ్రంథంలో మనకివ్వబడిన హెచ్చరికలు:**

**1. రోమా 2:16**

యేసు క్రీస్తు ద్వారా మనుష్యుల రహస్యములను విమర్శించు దినము...

**2. రోమా 14:12**

మనలో ప్రతివాడును తన్ను గురించి దేవునికి లెక్క యొప్పగింపవలెను.

**3. 1 కొరింథీ 4:5**

కాబట్టి సమయము రాకమునుపు, అనగా ప్రభువు వచ్చు వరకు, దేనిని గూర్చియు తీర్పు తీర్చకుడి. ఆయన అంధకారమందలి రహస్యములను వెలుగులోనికి తెచ్చి హృదయములలోని ఆలోచనలను బయలు పరచునప్పుడు, ప్రతి వానికిని తగిన మెప్పు దేవునివలన కలుగును.

4. యెషయా 30:1, - వారు నన్ను అడుగక ఆలోచనచేయుదురు....

21 వ వచనంలో ఒకవేళ మనం ఆయనను అడిగి ఆలోచన చేసినట్లయితే... "మీరు కుడి తట్టయినను ఎడమ తట్టయినను తిరిగినను ఇదే త్రోవ దీనిలో నడువుడి అని నీ వెనుకనుండి యొక శబ్దము నీ చెవులకు వినబడును." అని వ్రాయబడింది.

బైబిల్లో మొట్ట మొదటిగా హవ్వ ఆలోచనల్లో పాపం జరిగినట్లుగా చూస్తాము. సాతాను మనలను ఎప్పుడూ బలవంతంగా శోధించడు. మనం దేవునికి అవిధేయులమవడానికి మనకు సలహా యిచ్చి మన ఆలోచనా విధానం మార్చడానికి ప్రయత్నం చేస్తాడు. ఆదికాండం 3:6 లో హవ్వ విషయంలో అదే జరిగినట్లుగా చూస్తాము. ఏదేను తోటలో హవ్వ సర్పముతో మాటలాడిన తరువాత చెట్టు, పండు మారలేదు కానీ దేవుడు తినవద్దన్న పండును చూసే విషయంలో హవ్వకు ఆసక్తి పెరిగింది. తరువాత ఆమె ఆలోచనలు మారిపోయాయి. తదనంతరం హవ్వతోపాటు ఆదాము కూడా పర్యవసానాల్ని అనుభవించాల్సి వచ్చింది.

✦ మన ఆలోచనలు పరోక్షంగా క్రియారూపం దాల్చడానికి అవకాశం ఉంది. అందుకే ఒక నిమిషం లేదా ఎక్కువ కాలం మనం ఆలోచించే ఆలోచనలకు మనమే బాధ్యులము.

**బైబిల్ నుండి కొన్ని ఉదాహరణలు:**

మన హృదయంలో లేదా ఆలోచనల్లో పాపం చేయకుండుటకు దృఢనిశ్చయత కలిగి ఉండుట ఎంతో అవసరం. ఈ విధంగా దృఢనిశ్చయం చేసుకుని, దేవుని నామాన్ని మహిమపరచి, వారి జీవితాల్లో దేవుని ఆశీర్వాదాలను పొందిన వ్యక్తుల గురించి ఆలోచన చేద్దాము. మరియు ఆలోచనల్లో దృఢనిశ్చయం లేకపోవుటచేత వారి జీవితాలను విచారకరంగా ముగించిన వారిని గురించి కూడా ఆలోచన చేద్దాము.

1. యోబు 31:1 ని గమనిస్తే, యోబు తన కళ్ళతో నిబంధన చేసుకుని, ఆలోచనల్లో కూడా పరిశుద్ధంగా జీవించినట్లు చూడవచ్చు. "నేను నా కన్నులతో నిబంధన చేసికొంటిని కన్యకను నేనేలాగు చూచుదును? ఆలాగు చేసినయెడల పరమునందున్న దేవుని ఆజ్ఞ యేమగును? ఉన్నత స్థలమునందున్న సర్వ శక్తుని స్వాస్థ్యమేమగును?". యోబు పవిత్రమైన ఆలోచనా విధానం మరియు పవిత్రమైన కన్నులు కలిగిన వ్యక్తి.

**పర్యవసానాలు:**

ఎ. పరిశుద్ధత కలిగిన జీవితాన్ని బట్టి దేవుడు యోబుకు పూర్వము కలిగినదానికంటే రెండంతలు అధికముగా దయచేసెను.

బి. నాలుగు తరముల వరకు తన కుమారుల కుమారులను చూసెను. యోబు గురించి ఒక్క మాటలో చెప్పాలంటే, **ఆంతర్యంలో కూడా అపవిత్రతవైపు అడుగులు వేయలేని వ్యక్తి**

2. దానియేలు 1:8 లో దానియేలు ఆహారం విషయంలో దేవుని ఆజ్ఞను అతిక్రమించకుండుటకు ధృఢనిశ్చయంతో తీసుకున్న నిర్ణయాన్ని చూడవచ్చు. "ఈ రాజు భుజించు భోజనమును పానముచేయు ద్రాక్షారసమును పుచ్చుకొని తన్ను అపవిత్రపరచుకొనకూడదని దానియేలు ఉద్దేశించి, తాను అపవిత్రుడు కాకుండునట్లు వాటిని పుచ్చుకొనకుండ సెలవిమ్మని నపుంసకుల యధిపతిని వేడుకొనెను." దానియేలు తన్ను తాను అపవిత్రపరచుకొనకూడదని మొదటిగా ఆలోచనలలో దృఢనిశ్చయం చేసికొనెను.

**పర్యవసానాలు:**

ఎ. జ్ఞానవివేకముల సంబంధమైన ప్రతివిషయములో పదియంతలు శ్రేష్ఠతను దేవుడు దానియేలుకు అనుగ్రహించెను.

బి. బబులోను సంస్థానములో ప్రధానమంత్రిగా హెచ్చింపబడ్డాడు.

సి. నలుగురు రాజులు, రాజ్యాధికారాలు మారినా దానియేలు స్థితి మారలేదు.

దానియేలు గురించి ఒక్క మాటలో చెప్పాలంటే, **అవిధేయతకు అనుకూలమైన సమయాల్లో ఆజ్ఞను అతిక్రమించని వ్యక్తి**

3. ఆదికాండం 39:10 లో యోసేపును గమనిస్తే, దేవుని సన్నిధిని బట్టి ఆలోచనల్లో పాపం చేయకుండుటకు ధృఢనిశ్చయం చేసుకున్నట్లుగా చూడవచ్చు. "దిన దినము ఆమె యోసేపుతో మాటలాడుచుండెను గాని అతడు

ఆమెతో శయనించుటకైనను ఆమెతో నుండుటకైనను ఆమె మాట విన్న వాడుకాడు.'' యోసేపు పాపాన్ని అసహ్యించుకుని, పాపం నుండి దూరంగా పారిపోయిన విధానాన్ని గమనించవచ్చు. ఆలోచనల్లో పరిశుద్ధతను బట్టి తద్వారా దేవుని దయను పొందినట్లుగా చూడవచ్చు.

**పర్యవసానాలు:**

ఎ. ఐగుప్తు దేశానికి ప్రధానమంత్రిగా నియమించబడ్డాడు.

బి. కరువులో ఐగుప్తు ప్రజలను, తన కుటుంబసభ్యులను రక్షించగలిగాడు.

సి. తనకు బదులుగా దేవుడు తన ఇద్దరు కుమారులైన ఎఫ్రాయిము, మనష్షేలను ఇశ్రాయేలు గోత్రకర్తలుగా చేశాడు. యోసేపు గురించి ఒక్క మాటలో చెప్పాలంటే, **ఆజ్ఞలేమి లేకున్నా ఆలోచనల్లో అపవిత్రతకు చోటివ్వని వ్యక్తి**

4.II సమూయేలు 11వ అధ్యాయంలో దావీదు పాపం చేసినప్పుడు, 12 వ అధ్యాయంలో దేవుడు నాతాను ప్రవక్త ద్వారా మాట్లాడినప్పుడు, దావీదు ఎంతో కన్నీటితో ఒప్పుకుని విడిచిపెట్టినట్లుగా చూడవచ్చు. బత్షెబ విషయంలో దావీదు మొదటగా తన ఆలోచనల్లోనే పాపం చేశాడు.

రాజులు యుద్ధమునకు బయలుదేరు సమయమున దావీదు యెరూషలేమునందు నిలిచెను. ఒకానొక దినమున ప్రొద్దు గ్రుంకువేళ దావీదు పడక మీద నుండి లేచి రాజనగరి మిద్దె మీద నడుచుచు పైనుండి చూచుచుండగా స్నానముచేయు ఒక స్త్రీ కనబడెను. తన ఆలోచనలలో ఆశానిగ్రహం లేకపోవుటచేత, ఆమె సమాచారం తెలిసికొని పిలిపించి ఆమెతో కలిసి పాపం చేశాడు. అయితే దావీదు చేసినది యెహోవా దృష్టికి దుష్కార్యముగా ఉండెను.

**పర్యవసానాలు:**

ఎ. ఊరియాను చంపించుట

బి. దేవుని శాపాన్ని అనగా తన యింటివారికి సదాకాలము యుద్ధము కొనితెచ్చుకున్నాడు.

సి. తన యింటివారి వలన కూడా దావీదుకు అపాయము కలిగినది.

డి. బత్షెబ వలన దావీదుకు పుట్టిన బిడ్డ చనిపోయాడు.

దావీదు గురించి ఒక్క మాటలో చెప్పాలంటే,

**ఆజ్ఞను అతిక్రమించి ఆంతర్యంలో అపరాధాన్ని అలక్ష్యము చేయని వ్యక్తి**

5. న్యాయాధిపతులు 16 వ అధ్యాయంలో సమ్సోను ఆలోచనల్లో పోరాడి, 3 సార్లు అబద్ధాలు చెప్పి, చివరకు దెలీలాకు తన బలం యొక్క రహస్యాన్ని చెప్పినట్లుగా చూడవచ్చు. న్యాయాధిపతులు 16:16 లో "ఆమె అనుదినమును మాటలచేత అతని బాధించి తొందరపెట్టుచున్నందున అతడు ప్రాణము విసికి చావగోరెను."

సమ్సోను శోరేకు లోయలోనున్న దెలీలా అను స్త్రీని మోహించెను. ఫిలిష్తీయుల సర్దారులు ఆమె యొద్దకు వచ్చి ఆమెతో నీవు అతని లాలనచేసి అతని గొప్ప బలము దేనిలోనున్నదో, మేమేలాగు అతని గెలువ వచ్చునో తెలిసికొనుము, మేము అతని బంధించి అతని గర్వము అణుపుదుము, అప్పుడు మాలో ప్రతివాడును వెయ్యిన్ని నూరు వెండి నాణములను నీకిచ్చెదమని చెప్పిరి. స్త్రీ వ్యామోహం వలన సమ్సోను ఆలోచనల్లో ఓడిపోయాడు. మూడుసార్లు దెలీలాకు ఈ విషయమై అబద్ధం చెప్పినప్పటికీ, ఆమె అతని విసిగించినందున తన బలము యొక్క రహస్యాన్ని చెప్పాడు.

**పర్యవసానాలు:**

ఎ. అతని తలకు క్షౌరము చేయించుట వలన అతనిలోనుండి బలము తొలగిపోయెను.

బి. ఫిలిష్తీయులు అతని పట్టుకొని అతని కన్నులను ఊడదీసిరి.

సి. యిత్తడి సంకెళ్లచేత అతని బంధించి గాజాకు తీసికొని వచ్చినపుడు బందీగృహములో తిరగలి విసరువాడాయెను.

డి. దాగోను గుడిలో ఫిలిష్తీయుల సర్దారులు సమ్సోనును ఎగతాళి చేసిరి.

ఇ. జనులు సమ్సోనును చూచినప్పుడు మన దేశమును పాడుచేసినవాడును మనలో అనేకులను చంపినవాడునైన మన శత్రువుని మన దేవత మనచేతికి అప్పగించియున్నదని చెప్పుకొనుచు తమ దేవతను స్తుతించిరి.

ఎఫ్. దాగోను గుడిలో సమ్సోనును అక్కడనున్న ఫిలిష్తీయులందరును చనిపోయిరి. సంసోను గురించి ఒక్క మాటలో చెప్పాలంటే **అంతఃపురంలో ఆమెకు అభిప్రాయమంతయు తెలిపి అణచబడిన వ్యక్తి ఆలోచనా విధానాన్ని సరిచేసుకోవడం ఎలా?**

1. హెబ్రీ 4:12, 13 – ఎందుకనగా దేవుని వాక్యము సజీవమై బలముగలదై రెండంచులుగల యెటువంటి ఖడ్గము కంటెను వాడిగా ఉండి, ప్రాణాత్మలను కీళ్లను మూలుగను విభ జించునంతమట్టుకు దూరుచు, హృదయము యొక్క తలంపులను ఆలోచనలను శోధించుచున్నది. మరియు ఆయన దృష్టికి కనబడని సృష్టము ఏదియు లేదు. మనమెవనికి లెక్క అప్పచెప్పవలసియున్నదో ఆ దేవుని కన్నులకు సమస్తమును మరుగులేక తేటగా ఉన్నది.

2. ఫిలిప్పీ 4:8 – మెట్టుకు సహోదరులారా, యే యోగ్యతయైనను మెప్పైనను ఉండినయెడల, ఏవి సత్యమైనవో, ఏవి మాన్యమైనవో, ఏవి న్యాయమైనవో, ఏవి పవిత్రమైనవో, ఏవి రమ్యమైనవో, ఏవి ఖ్యాతిగలవో, వాటి

మీద ధ్యానముంచుకొనుడి.

3. (think or dwell on these things.)

4. II కొరింథీ 10:5 – ప్రతి ఆలోచనను క్రీస్తుకు లోబడునట్లు చెరపట్టవలెను.

మన ఆలోచనల్లో పురోగతిని సాధించడానికి మనకు సహాయపడేది దేవుని వాక్యం మాత్రమే. మొదటిగా మనం దేవుని వాక్యం దగ్గరకు వచ్చినపుడు వాక్యమే మన ఆలోచనలను, తలంపులను విభజిస్తుంది మరియు శోధిస్తుంది. మన మనస్సులు మారడం మరియు రూపాంతరం చెందడం కేవలం దేవుని వాక్యం యొక్క శక్తి ద్వారానే జరుగుతుంది. దేవుని వాక్యాన్ని మన హృదయంలో భద్రపరచుకున్నప్పుడు అపవిత్రమైన ఆలోచనల నుండి దూరంగా ఉంటూ దేవుని మనస్సుకు దగ్గరగా చేరడం జరుగుతుంది.

**ముగింపు:**

1. ఖాళీ సమయాలు ఉపయోగంలేని ఆలోచనలు ఆలోచించడానికి కారణమవుతాయి. ఎప్పుడూ పని లేకుండా ఖాళీగా కూర్చోకూడదు. కొన్ని సార్లు పనిని మనంతట మనమే కల్పించుకోవాలి.

2. రహస్యంలో ఆలోచించే చెడ్డ ఆలోచనలు రహస్య పాపాలకు దారితీస్తాయి.

3. అపవిత్రమైన ఆలోచనా విధానం హృదయంలో నొప్పిని, ఖాళీని మిగులుస్తుంది.

4. నిజమైన విశ్వాసి ఆలోచనల్లో పాపం జరుగుతూ ఉంటే భారంగా, బాధగా, విచారంగా, ఇబ్బందిగా ఉండకుండా ఉండలేడు.

5. కీర్తనలు 139:23, 24–" దేవా, నన్ను పరిశోధించి నా హృదయమును తెలిసి కొనుము. నన్ను పరీక్షించి నా ఆలోచనలను తెలిసికొనుము. నీకాయాసకరమైన మార్గము నాయందున్న దేమో చూడుము. నిత్యమార్గమున నన్ను నడిపింపుము."ను మన అనుదిన ప్రార్థనగా చేసుకుందాం. ఎందుకంటే "విశ్వాస జీవితానికి గీటురాయి పరిశుద్ధత కలిగిన ఆలోచనా విధానమే."

**ఆలోచించాల్సిన ప్రశ్నలు:**

• మనం చేసే సత్క్రియలకు దేవుడు ప్రతిఫలం ఇవ్వగలిగినట్లుగా, మన ఆలోచనలు దేవుని దృష్టిలో మెప్పు పొందేవిగా ఉన్నాయా?

• మన జీవితకాలంలో ఆలోచించే ఎన్ని ఆలోచనలు మనలను దేవుని హృదయానుసారులుగా చేస్తున్నాయి/ ఎన్ని సార్లు మనం దేవునిని అడిగి ఆలోచనలు చేయగలుగుతున్నాము ?

**– త్రివేణి శ్రీను, రామాంతపూర్ జోన్, హైదరాబాద్**


## సంగీత సామ్రాజ్యానికి స్వాగతం...

మీ శ్రావ్యమైన కంఠంతో ప్రభుని స్తుతించాలని ఉందా! పాడాలనే తృష్ణ ఉన్న మీకు యుఇయస్ఐ–టియస్ ఆడియో విజువల్ డిపార్ట్‌మెంట్ వారు అద్భుతమైన అవకాశాన్నిచ్చి, మిమ్మల్ని ప్రోత్సహించడానికి సృజనాత్మక రీతిలో ఆహ్వానిస్తున్నారు. మీరు ఒక పాటను పల్లవి, చరణం పాడి, దానిని రికార్డు చేసి వాట్సయాప్ నెంబరు 9908211562కు పంపండి. దీనితో పాటు మీ వివరాలు అనగా మీ పేరు, ఇయు లేదా ఇజిఎఫ్ పేరు పంపండి. ఈ గొప్ప అవకాశాన్ని తప్పక వినియోగించుకోండి... త్వరపడండి.

**సెక్రటరి, ఆడియో విజువల్ డిపార్ట్‌మెంట్**

యు.ఇ.యస్.ఐ.–టి.యస్.

## సులభమైన రీతిలో మన UESI-TS songs download చేసుకొను విధానము.

**1. Go to songs UESI-TS website www.uesits.in/songs, Click the link below songs.**

**2. Find VBR MP3 (270 files) at the bottom**

**3. Click to download & Listen**


New Gospel Tract Released in
**PERSONAL EVANGELISM Workshop**
Conducted @Bhadhracalam on 29-OCT-2019.






This Tract is available in State Office, Please utilize the tracts



– ఫ్యామిలీ స్పెషల్

# తెరమరుగవుతున్న తెరచిన గృహాలు

దేవుడు యుఇయస్ఐ పరిచర్యను తెరవబడియున్న గృహంలో నుండి భారతదేశ కళాశాల విద్యార్థులకు ఒక గొప్ప వరంగా అనుగ్రహించాడు. ఈ తెరచిన గృహాల ద్వారా ఎంతో దేదీప్యమానమైన పరిచర్య జరిగింపబడి గత 65 సంవత్సరాలుగా ఎంతో మంది విద్యార్థులు, యౌవ్వన గ్రాడ్యుయేట్లు, క్రైస్తవ నాయకులుగా భారత క్రైస్తవ సంఘానికి, సమాజానికి లేపబడ్డారు.

ఈ మధ్యకాలంలో యుఇయస్ఐ పరిచర్యలో ఎన్నో కుటుంబాలు వున్నప్పటికి, విద్యార్థుల పరిచర్యకై తెరువబడిన గృహాలు కొన్ని మాత్రమే కనిపిస్తున్నాయి. దీనికి పర్యవసానంగా తెరువబడిన గృహాలపై మాత్రమే ఎక్కువ ఒత్తిడి, భారం పడుచున్నది. ఈ నేపథ్యంలో గ్రాడ్యుయేట్లుగా మనలను మనము సమీక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా కలదు. ఈ సమీక్షలో భాగంగా మన పితరుల జీవితాలను గత చరిత్రను పరిశీలించక తప్పదు.

1941 సం॥లో కుటుంబంగా కట్టబడిన ప్రొ॥ ఈనాక్ మరియు తబితా స్టీఫెన్‌ల గృహాన్ని 1949లో చెన్నైకి దేవుడు తీసుకొనిరావడం జరిగింది. వారికి దేవుని పట్ల వున్న అచంచలమైన విశ్వాసం, ప్రార్థనా జీవితము, దేవుని వాక్యానికి సంపూర్ణంగా విధేయతను చూపే మనస్సునిచ్చాయి. ప్రతి శుక్రవారం ప్రొ॥ ఈనాక్ గారి గృహములో కాలేజి విద్యార్థులు, ప్రార్థన నిమిత్తము, ప్రతి ఆదివారము బైబిల్ స్టడీ కొరకు మరియు సహవాసం నిమిత్తము కలిసిరావడం, సువార్త కూడికలు కలిగి వుండడం వల్ల అనేక మంది విద్యార్థులు రక్షణానుభవంలోనికి వచ్చారు. క్రమంగా జరిగే బైబిల్ స్టడీస్, రిట్రీట్స్ ద్వారా ఆత్మీయంగా బలపరచబడడమే కాకుండా, ఆత్మీయ శిక్షణను పొందినారు. వారి సాధారణ జీవనశైలి, కొండమీది ప్రసంగాన్ని జీవితంలో అనుసరించడం ద్వారా ఎంతో మంది జీవితాన్ని ప్రభావితం చేశారు.

ప్రభువు చిత్తానుసారంగా డా॥ టి.యన్. స్టైరెట్ దంపతులు యుఇయస్ఐ పరిచర్యలో పాలిభాగస్థులయ్యారు. వారికున్న హెూదా, డాక్టరేట్ విద్య, వాక్యంలో వున్న అపారమైన అనుభవమేమి తాను ఒక సేవానాయకునిగా వుండటానికి అడ్డురాలేదు సరికదా, తన నాయకత్వాన్ని చాలా తక్కువ కాలములో భారతీయుడైన జనరల్ సెక్రటరీ పి.టి. చాందపిళ్ళ గారి చేతిలో పెట్టి, ఆయన అధికారానికి లోబడి, ఒక సామాన్య స్టాఫ్ వర్కర్‌గా, నమ్మకంగా, బాధ్యతగా పనిచేశాడు. ఒక సేవానాయకునిగా ప్రదేశాలు, పదవులు, తనను మెచ్చుకొనే వారిపై దృష్టి వుంచక, ప్రభువు ఎక్కడికి వెళ్ళమంటే అక్కడికి వెళ్ళినటువంటి నిస్వార్థజీవి. 1954–75 వరకు దేవుడిచ్చిన దర్శనంతో విద్యార్థుల మధ్య గొప్ప పరిచర్య చేసిన దైవజనుడు. కోటగిరిలోని హైఫీల్డ్‌ను దర్శించిన ప్రతి ఒక్కరిని, వారి సాధారణ జీవనశైలి, యథార్థత, వినయవిధేయత స్వభావం, పవిత్రత, ఖచితత్వము, ప్రేమ చూపుతూ సత్యము చెప్పే ధైర్యం, నిబద్ధత గల్గి వాక్యాన్ని ఉన్నది వున్నట్లుగా బోధించడం, తనకు అప్పగించబడిన ప్రతి బాధ్యతను అది బోధనే కావచ్చు లేక ఏ చిన్న పనియైనను ఎంతో శ్రద్ధ కలిగి మంచి గృహనిర్వాహకుడుగా ప్రభావితం చేశాయి. హైఫీల్డ్‌లో వారి ఆతిథ్యము ద్వారా అనేక మంది విద్యార్థులు గ్రాడ్యుయేట్స్, స్టాఫ్ వర్కర్స్, పాస్టర్లు మరియు ఇతర క్రైస్తవ సంస్థల నాయకులు

సైతము ఎంతో ప్రభావితపరచబడ్డారు.

పి.టి. చాందపిళ్ళ మరియు డోరతీ గార్ల తెరచిన గృహం కూడ పరిచర్యలో ఒక మూల స్థంభం లాంటిది వారు ఎంతో ఉన్నతమైన విద్యను అభ్యసించినప్పటికి వారి నిరాడంబర జీవితం, ఎంతో క్రమశిక్షణ కలిగి, ఎంత చిన్న పనియైన చేయడానికి ఎల్లప్పుడు సిద్ధంగా వుండేవారు. వారి ప్రతీ అవసరం నిమిత్తం పరిపూర్ణంగా దేవునిపై ఆధారపడే విధానం, సమాచారాన్ని అందించే విషయంలో, వ్యక్తులపై ప్రత్యేక శ్రద్ధ చూపే విషయాల్లో ఎప్పుడూ నిర్లక్ష్యం చేసేవారు కాదు. ప్రారంభదినాలలో అనేక తెరువబడిన గృహాలు లేపబడ్డాయి. వారి వ్యక్తిగత జీవితాలలో, సహవాస జీవితాల్లో ఎంతో ప్రేమ, వ్యక్తిగత శ్రద్ధ, పారదర్శకత, పవిత్రత, నిస్వార్థత, తగ్గింపు, సమర్పణా జీవితాలు చిహ్నాలుగా కనబడ్డాయి. ఇలా చెప్పుకుంటూ పోతే వారి చొరవ ద్వారా ఎంతోమంది ఆత్మీయ నాయకులుగా తీర్చిదిద్దబడి, సంఘానికి, సమాజానికి సేవ చేసిన వారిని మనదేశ క్రైస్తవ సంఘ చరిత్రలో చూడగలం. వారి సహవాసం ద్వారా అనేక మంది రేపబడ్డారు. అలాంటివారిలో P.C. Varghese, Dr. Theodore Williams, Dr. Sam Kamaleshan, Bro. Sathkeerthi Rao, Sarala Elisha, H.S. Punneraj, D. Jayapal, S.A. Danial, Prof. Ravikanth kanth, JSA Julius, Dr. G. Devapaul, Rev. Skill corn, Dr. Prabhakar, Miss Sandha rickets, Prof. B. Deena Bandu & P. Augustin దేవుడిచ్చిన దర్శనం (పరిచర్య)పట్ల వారి సమర్పణా, త్యాగపూరిత జీవితాలే అనేక మంది ఆత్మీయ నాయకుల్ని తీర్చిదిద్దగలిగింది. అందుకొరకై వారి సమయాన్ని, వారి తలాంతులను, వారి ద్రవ్యాన్ని, వారి సమస్తాన్ని పరిచర్యకై ఎంతో ఓపికతో, సహనంతో క్రీస్తు నందు నిరీక్షణ కలిగి వినియోగించారు. విద్యార్థులు, యౌవ్వన గ్రాడ్యుయేట్లు వారు ఎదుర్కొనే సమస్యల పట్ల వెంటవెంటనే ప్రార్థించి, ప్రతిస్పందించి, పరిష్కార మార్గాలను ఎంచుకొని ప్రార్థనాపూర్వకముగా సహాయపడేవారు. వ్యక్తుల సమస్యలు, బలహీనతలు గుప్తంగా వుంచి, ఎంతో భారంతో, ప్రార్థనాపూర్వకంగా వారి సమస్యలు, బలహీనతలను, పాపములను ఒప్పుకొని విడిపెట్టుటలో లేక అధిగమించుటలో తోడ్పడేవారు. అందుకొరకే గుంపు చిన్నదైనా దేవుని కోసం రోషం కల్గి, భారం కలిగిన పనిచేసే వారు లేపబడ్డారు. వారి జీవితాలలో మౌళిక విలువలను మాదిరిగా చూపించారు. సహవాసంలో ఒకరునొకరు గౌరవించుకోవడం, ప్రేమించడం, తగ్గింపు స్వభావం కల్గి క్షమించి, అంగీకరించడాన్ని వారి జీవితాల్లో చూపించారు. వ్యక్తుల మధ్య గురియైన సంబంధ బాంధవ్యాలే సహవాసం యొక్క ప్రధాన లక్షణంగా చూపించారు.

ఈ మధ్యకాలంలో పరిచర్య విస్తరిస్తున్న క్రమంలో అనుపాత నిష్పత్తిలో తెరచిన గృహాల సంఖ్య కూడ పెరుగవలసియున్నది. కాలక్రమంలో విద్యార్థులు, గ్రాడ్యుయేట్లగుచున్నారు. వివాహాల ద్వారా కుటుంబాలుగా స్థిరపడుచున్నారు. క్రొత్త క్రొత్త కోర్సులు, కాలేజీల సంఖ్య పెరగడం మూలంగా ఇయు పరిచర్య సహితం విస్తరించుచున్నది. దేవునికి స్తోత్రము. కాని విచారకరమైన విషయం ఏమంటే కొన్ని కుటుంబాలు కుటుంబంగా కలిసి (భార్యభర్తలు) పరిచర్యకు అందుబాటులో లేకపోవడం మరియు వారి గృహాన్ని విద్యార్థి పరిచర్య నిమిత్తం తెరచి వుంచకపోవడాన్ని గమనిస్తున్నాం. ఇందుకు భార్యభర్తల్లో లేక ఏ ఒక్కరిలో కొన్ని కారణాలు ఈ క్రిందివి కావచ్చు.

- దేవునితో సరియైన సంబంధ బాంధవ్యం లేకపోవడం. ప్రార్థనలేమి జీవితం
- మేము/నేను ఇయు పరిచర్యకు పిలువబడ్డాము అన్న దర్శనం లేకపోవడం / ఆత్మల పట్ల భారం లేకపోవడం, ఆసక్తి లేకపోవడం.
- తెరచిన గృహం యొక్క ఆవశ్యకత, అవగాహన లేకపోవడం.
- ఆతిథ్యమిచ్చే మనస్సు లేకపోవడం
- ప్రాధాన్యతలను గుర్తించకపోవడం
- సమయమిచ్చే ఓపిక, సహనం లేకపోవడం
- దేవుడిచ్చిన వనరులను పరిచర్యకు ఖర్చుపెట్టే మనస్సు లేకపోవడం
- పనిచేసే చోట/సమాజంలో మాదిరికరమైన సాక్ష్యజీవితం లేకపోవడం
- లోకానుసారమైన పద్ధతులతో రాజీపడే మనస్సు
- గృహాన్ని తెరచివుంచడానికి త్యాగసహితమైన మనస్సు కల్గివుండకపోవడం
- భౌతికవాద మనస్సు కల్గి వుండడం (Materialistic Mind)
- కుటుంబ, ఆరోగ్య మరియు ఆర్థిక సమస్యలను అధిగమించకపోవడం
- కుటుంబాన్ని, ఉద్యోగాన్ని మరియు పరిచర్యను సమతుల్యం చేసుకొనకపోవడం.
- కొన్ని సందర్భాలలో తమ గృహాన్ని తెరచి వుంచడానికి తగినవెలను చెల్లించే మనసు లేకపోవడం / వ్యక్తుల

పట్ల శ్రద్ధ లేకపోవడం.

ఇవియే కాక కుటుంబ పరిస్థితులు మరియు నేపథ్యాలను బట్టి వివిధ కారణాలు వుండవచ్చు. కారణాలు ఏమైనప్పటికీ వాటికి పరిష్కార మార్గాలను ఎంచుకోవలసిన బాధ్యత కుటుంబంలో భార్యభర్తలపై వుంది. ఈ మధ్య కాలంలో మాదిరికరమైన తెరచిన గృహాల సంఖ్య తగ్గిపోతున్నదన్న సత్యాన్ని అంగీకరించక తప్పదు. ఇలాంటి పరిస్థితులలో రాబోయే తరానికి క్రైస్తవ విలువలు కల్గిన విద్యార్థి నాయకులను, యౌవ్వన గ్రాడ్యుయేట్లను సిద్ధపర్చలేము సరికదా దుర్బీజులను సిద్ధపరచువారము అవుతాము.

కాబట్టి గ్రాడ్యుయేటు కుటుంబము భార్యాభర్తలుగా కలిసి కూర్చుని స్వపరిశీలన, సమీక్షించుకోవలసిన అవసరం ఎంతైనా కలదు.

మన గృహాన్ని తెరచి వుంచడానికి కొన్ని సూచనలు :

- ఇయు/ఇజిఎఫ్‌కు ప్రత్యేకంగా దేవుడు మమ్మల్ని పిలిచాడు అన్న నిశ్చయత కలిగి వుందాం.
- పైన పేర్కొన్న ఆటంకాలున్నట్లయితే వాటిని సరిచేసుకొని ప్రార్థనా పూర్వకంగా మన గృహాల్ని ఇయు/ఇజిఎఫ్ పరిచర్యకై తెరచి వుంచుదాం.
- పరిచర్య అవసరాలను తెలుసుకొని ప్రతీరోజు ప్రార్థిద్దాం.
- రిట్రీట్స్, క్యాంప్స్, కాన్ఫరెన్స్‌లకు కలిసి హాజరుకావడం వల్ల పరిచర్య పట్ల భారం పెరుగుతుంది. ఇతరులు చేయు పరిచర్య ద్వారా సవాలు చేయబడడానికి అవకాశం దొరుకుతుంది.
- కుటుంబాలుగా, ఇతర కుటుంబాలతో ప్రత్యేక సమయం గడపడం వల్ల వారి అనుభవాలను బట్టి పురికొల్ప బడతాము.
- ప్రార్థనాపూర్వకముగా వివేకం కల్గి మన సమయాన్ని సద్వినియోగం చేసుకుందాం. క్రమశిక్షణ కల్గి ప్రణాళికా బద్ధంగా ప్రభువు పనిచేద్దాం.
- ప్రతి నశించే విద్యార్థి ఆత్మ ఎంతో విలువైనదని గుర్తించుదాం.
- కుటుంబ ప్రార్థనలలో / కుటుంబంతో గడిపే సమయాల్లో మన పితరుల జీవితాల్ని అధ్యయనం చేయడం ద్వారా పురికొల్పబడతాం.
- ప్రేమతో సత్యం చెప్పే మనస్సు కల్గి వుందాం.
- మాదిరికరమైన జీవితాన్ని ప్రదర్శిస్తూ మన గృహాన్ని పరిచర్య కొరకై తెరచి వుంచుదాం.
- మన పితరులు వారి తెరచిన గృహాలలో కనుపర్చిన విలువలు మన తరానికి అందిచినట్లుగా మన తరువాత తరానికి మనమందిద్దాం.

**ముగింపు :**

లోకంలో మనకంటే జ్ఞానులు, ఉత్తమమైనవారు, క్రమశిక్షణ కలిగిన వారున్నా ఈ విద్యార్థి పరిచర్యను ఈ తరంలో మనకనుగ్రహించాడు. ఈ గొప్ప దర్శనాన్ని మనకు అందించారు. ప్రసంగి 9:10లో చెప్పబడినట్లుగా "చేయుటకు నీ చేతికి వచ్చిన, యే పనియైనను నీ శక్తి లోపం లేకుండా చేయుము".

పౌలు గారు 1 థెస్స 2:4(6)లో.... మనుష్యులను సంతోష పెట్టువారము కాక మన హృదయములను పరీక్షించు దేవునినే సంతోష పెట్టువారమై బోధించుచున్నాము అని చెప్పుచున్నారు.

కొలస్సి 3:23-24 ఇలా చెప్పుచున్నది.... ప్రభువు వలన స్వాస్థ్యమును ప్రతిఫలముగా పొందుదుమని ఎరుగుదురు గనుక, మీరేమి చేసినను అది మనుష్యుల నిమిత్తము కాక ప్రభువు నిమిత్తమని మనస్ఫూర్తిగా చేయుడి. మీరు ప్రభువైన క్రీస్తునకు దాసులైయున్నారు.

కాబట్టి విద్యార్థి పరిచర్యలో మన పితరులు దేవుడు వారికిచ్చిన దర్శనాన్ని పుణికిపుచ్చుకొని కుటుంబాలుగా వారి ప్రాణాత్మ దేహాల సమర్పణతో వారి గృహాలను తెరచినట్లుగా ఈ తరంలో మన గృహాలను విద్యార్థి పరిచర్యకై తెరచి వుంచుదాం. ప్రభువు మనకు సహాయం చేయును గాక!

**– సహో. యన్. సునీల్ కుమార్,** ఓ.యు. జోన్.
హైదరాబాద్.

**STATE LEVEL PASTORS FAMILY CONFERENCE-19**

**12th - 13th NOVEMBER 2019**

**Resource Persons**

**Mrs. & Mr. Vasantha Kumar - Vizag**

**Mr. V. Rajinikanth - Hyderabad**

Co-Ordinator-K.Ravi Kumar (Staff)

Venue-UESI-TS Study Centre, Jinnaram

Expected Families - 30

Financial Need - 50,000/-

Testimony

సహో. రాజ్‌కుమార్ కోరల్ల, స్టాఫ్ కో–ఆర్డినేటర్, హైదరాబాద్.

# సాక్ష్యం

## చీకటి నుండి వెలుగులోకి

నా పేరు రాజ్‌కుమార్. మాది హైందవ నేపథ్యం. నాకు ఊహ తెలిసినప్పటి నుండి దేవుడంటే నాకు చాలా ఇష్టం. విగ్రహ రూపంలో ఉన్న దేవుని పూజించేవాడిని. క్రైస్తవులన్నా క్రైస్తవ మతమన్నా... చివరకు యేసు క్రీస్తు అన్నా ఇష్టపడే వాడిని కాదు. పైగా ద్వేషించేవాడిని. కారణం మాత్రం తెలియదు.

నాకు బాగా జ్ఞాపకం... అది 2012వ సంవత్సరం. నా ఇంటర్మీడియేట్ చదువు ముగించుకుని వేసవి సెలవులకు ఇంటికి వెళ్ళాను. ప్రతి శుక్రవారం మా కాలనీలో గాస్పల్ మీటింగ్ ఏర్పాటు చేయడం ఆనవాయితి. యోహాను అనే పాస్టర్ గారు ఈ కార్యక్రమాలు జరిపేవారు. మా అమ్మ, చెల్లి, అక్క వెళ్ళేవారు. నేను మాత్రం ఆ వైపు కూడా చూచేవాడిని కాదు. ఒక రోజు ఆ పాస్టర్‌గారు మా ఇంటికి వచ్చి మా ఇంట్లో సువార్త మీటింగ్ ఏర్పాటు చేస్తానని చెప్పాడు. నాకు చాలా కోపం వచ్చింది. దుర్భాషలాడాను... హేళన చేసాను. కానీ ఆయన మాత్రం మారుమాట్లాడకుండా మౌనంగా వెళ్ళిపోయాడు.

వేసవి సెలవులు ముగిసాయి... ఇంటర్ పాస్ అయ్యాను. ఖమ్మం జిల్లా, పాల్వంచలో బి.ఫార్మసీ కోర్సులో చేరాను. ఆ రోజు నాకు బాగా గుర్తుంది. నా క్లాస్‌రూమ్‌లో ఒంటరిగా కూర్చొని ఉన్నాను. నా మనసు కలతగా ఉంది. మారు మాట్లాడకుండా మౌనంగా వెళ్ళిన పాస్టర్‌గారు గుర్తుకు వస్తున్నారు. హృదయంలో బాధ, మనసులో పశ్చాత్తాపం... క్రొత్తగా పరిచయం అయిన ఆనంద్ పలకరింపుతో మాటలు కలిపాను. ఆనంద్ క్రీస్తు ప్రేమను గూర్చి చెబుతున్నాడు. మనిషిలో పాపస్వభావం, క్రీస్తు సిలువ త్యాగం... ఇవన్నీ మౌనంగా విన్నాను. నా హృదయం నూతనత్వాన్ని నింపుకొంటుంది. ఆనంద్‌తో కలిసి బైబిల్ స్టడీస్‌కు క్రమంగా వెళ్తున్నాను. గాస్పల్ ఈవినింగ్‌కు కూడా వెళ్ళాను. 2013లో ఆనంద్ ఎంతో బాధ్యతతతో నన్ను విద్యార్థుల ఇక్యాంపుకు తీసుకువెళ్ళాడు. ఆ క్యాంపులో నేను నా పాపాలు ఒప్పుకొని క్రీస్తును నా స్వంత రక్షకునిగా ప్రభువుగా, దేవునిగా అంగీకరించాను. విద్యార్థుల మధ్య జరిగే పరిచర్య ఇయులో నేను ఆత్మీయంగా బలపడ్డాను.

అది 2014వ సంవత్సరం నేను వేకువనే మౌనధ్యాన సమయంలో అ.కా. 26:16-18 నుండి దేవుడు ప్రత్యేకంగా నాతో మాట్లాడుతున్నాడు. ఇది దేవుడు నాతో తన పని కొరకు పిలవడం మొట్టమొదటిసారి. వరుసగా రెండు దినాలు నా మౌన ధ్యాన సమయంలో పదే పదే మాట్లాడడం నేను గమనించాను. నేను బి.ఫార్మసీ చదువుతున్న కారణాన దేవుని పిలుపును వాయిదా వేసాను. 2016వ సంవత్సరంలో నా బి.ఫార్మసీ డిగ్రీ పూర్తి చేసాను.

2017 సెప్టెంబర్ మాసంలో ఉద్యోగ నిమిత్తం హైదరాబాద్ నగరం చేరుకున్నాను. ఇంటర్వ్యూలకు హాజరవుతున్నాను. మరలా నా మౌనధ్యాన సమయంలో దేవుడు మాట్లాడడం ప్రారంభించాడు. నిర్గమ 3,4 అధ్యాయాలు, మార్కు 1:17-20 ద్వారా దేవుడు మాట్లాడుతూనే ఉన్నాడు. ఒకవైపు ఇంటర్వ్యూలు మరొకవైపు దేవుని పిలుపు. రెండూ జరుగుతున్నాయి. ఇది ఏడు నెలలపాటు కొనసాగింది. నేనొక తీర్మానానికి వచ్చాను. ఈ విషయం నా తల్లిదండ్రులకు చెప్పాను. వాళ్ళు పూర్తిగా వ్యతిరేకించారు. ఇదే విషయాన్ని పాల్వంచలోని గ్రాడ్యుయేట్ అన్నకు చెప్పాను. పిలుపు నిర్ధారణ కొరకు వేచి చూడమని ఎన్నో సలహాలు యిచ్చి ప్రోత్సహించారు. ఆ మాటలు నా తీర్మానానికి పునాదులయ్యాయి. మా అమ్మానాన్న కూడా అంగీకరించారు. దేవుడు వారిని ఒప్పించాడు. దేవుని నడిపింపుతో ఆయన చిత్తంలో 1, సెప్టెంబర్ 2018 సరిగ్గా ఒక సంవత్సరం క్రితం నేను యుఇయస్ఐ తెలంగాణా రాష్ట్రం హైదరాబాదు నగరంలో దిల్‌షుక్‌నగర్ కేంద్రంగా స్టాఫ్ కో ఆర్డినేటర్‌గా చేరాను.

తెలుగు విద్యార్థులు, అంతర్జాతీయ విద్యార్థుల మధ్య క్రీస్తు సువార్త పనిలో దేవుడు నన్ను నడిపిస్తున్నాడు. 2019 జూన్ మాసంలో సౌత్ సూడాన్ విద్యార్థులకు ఒక పెద్ద సవాలు ఎదురైంది... వారు చదువు పూర్తి చేసుకుని వెళ్ళాల్సిన సమయం. స్టడీ సర్టిఫికేట్ వంటి ధృవపత్రాలు సంబంధిత అధికారులు ఇంకా ఇవ్వవలసి ఉంది. కానీ కళాశాల యాజమాన్యం వారికి వసతి గృహంలో భోజనం సరఫరా నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేసారు. ఫలితంగా విద్యార్థులు ఆకలితో రోజులు గడపవలసి వచ్చింది. ఈ విషయం తెలిసినపుడు కొంతమంది గ్రాడ్యుయేట్లను కలిసి ప్రార్థనా సహకారం కొరకు తెలంగాణా రాష్ట్రమంతా ఈ సమాచారాన్ని తెలియజేసాను. మా ప్రార్థనను ఆలకించిన దేవుడు వారి సమస్యకు పరిష్కారం యిచ్చాడు.

నాకు ఈ ప్రపంచంలో అత్యంత ఆనందకరమైన విషయం "దేవుడు నన్ను తన పని కోసం పిలవడం". ఆయన నన్ను 7.7 బిలియన్ జనాభాలో నుండి తనను సేవించడానికి పిలిచాడు. నా ప్రభువుతో ఈ నా ప్రయాణం ఆమోఘం... ఆశ్చర్యం... అద్భుతం... మాటల్లో చెప్పలేను.





# మనస్సులో మెదలిన జ్ఞాపకం

"నాదు హృదయంబు నీ దివ్యసదనంబెగా సదనంబగా... నీదు చిత్తంబు నేచేయ ముదమాయెగా"

ల్యాప్‌టాప్ నుండి వస్తున్న ఈ పాటకు నేను స్వరము కలుపుతూ, చాలా ఉత్సాహంగా, ఉల్లాసంగా బయోడేటాను ప్రిపేర్ చేస్తున్నాను. కారణం నాకు మంచి సంబంధము చూడటానికి, బయోడేటాను, వాట్సప్‌లో పెట్టమని ప్రభాకర్ అన్న చెప్పాడు. అప్పటి నుండి ఊహల్లో తేలిపోతున్నట్టుంది నాకు. ఎలాంటి అమ్మాయిని దేవుడు భార్యగా ఇస్తాడో? దేవునికి నా కోరికలు, ఆశలు, ఆశయాలు అన్నీ తెలుసు. ప్రభాకర్ అన్నకు తెలియకపోవచ్చు. నా దేవుడు గొప్పవాడు.

నీ పాదముల చెంత చేరి నీ చిత్తంబు
నేనెరుగ నేర్పు, కన్నీటితో విత్తు మనసు కలకాలం

మరి నాకు నొసగు... అనే పాట కోసం సెర్చ్ చేసి ఆ పాటను పెట్టాను. అబ్బా! ఎంత మంచిపాట! వింటుంటేనే, దేవుని చిత్తము చేయాలనిపిస్తుంది. దేవా! ని చిత్తమే... నా ఇష్టమా లేక నా ఇష్టమే నీ చిత్తమా? లేక రెండు ఒకటేనా? కానీ, నాకిచ్చే భార్య విషయంలో మాత్రం ఎ,బి,సి,డి,ఇ,ఎఫ్,జి మరువకే! అని దేవునికి చెప్పుకున్న. (ఎ–ఏజ్, బి–బ్యూటీ, సి–క్యాస్ట్, డి–డౌరీ , ఇ–ఎర్నింగ్, ఎఫ్–ఫ్యామిలీ బ్యాక్‌గ్రౌండ్, జి–గాడ్లీ) ఇంక నన్ను గౌరవించి, ప్రేమించగలగాలి, నా బలహీనతలు ఏమైనా ఉంటే వాటిని కవర్ చేస్తూ ఉండాలి. నాకిష్టమైనదేదో తెలుసుకొని మసలగలగాలి, నాకంటే ఎక్కువ సంపాదించినా ఫర్లేదు గానీ ఎక్కడా నన్ను తక్కువ చేయకూడదు. మినిస్ట్రీ పనులు చూస్తూ, బైబిల్ స్టడీ, డాక్ట్రిన్స్, డివోషన్స్ లాంటి వాటిల్లో హెల్ప్ చేయగలగాలి. ఇంతేకదా! ప్రభువా నిన్ను కోరేది. నువ్వు నా తండ్రివి నీ కుమారుడి మనసు గ్రహించగలిగే వాడివి. నాక్కాబోయే భార్యలో ఈ లక్షణాలు ఉండునట్లు చేయవా ప్లీజ్! అని ప్రార్థిస్తూ పై లక్షణాలతో ఒక రూపాన్ని నిర్మించుకొని అలాంటి భార్యనే కావాలని కలలు కంటూ వున్నాను.

వాట్సప్ పెట్టిన, రెండు రోజుల తర్వాత ప్రభాకర్ అన్న నుండి ఫోన్ వచ్చింది. హృదయం సంతోషంతో ఉరకలు వేసింది. అన్న ఇచ్చే ఇన్‌ఫర్‌మేషన్ కోసం మనసు తహతహలాడింది. నీతో మాట్లాడాలి తమ్ముడు రూంకు రావచ్చా ? అన్నాడు. తప్పకుండా రండి అనే సమాధానంతో అన్న గంటలోపే రూంకు వచ్చాడు. కొన్ని ముఖ్యమైన విషయాలున్న ఒక బయోడేటాను నాచేతికిచ్చి మాట్లాడడం మొదలుపెట్టాడు. M.Sc., B.Ed. చేసింది. తల్లిదండ్రులు లేరు. తను డిగ్రీ చేస్తున్నప్పుడు ఇయుకి పరిచయం అయింది. ఒక ఇసిలో తన పాపాలు ఒప్పుకొని యేసుక్రీస్తును స్వంత రక్షకునిగా అంగీకరించింది. ఆస్తి పాస్తులు లేవు. అన్నదమ్ములు, అక్కచెల్లెళ్ళు ఎవరూ లేరు. దూరపు బంధువుల సహాయంతో చదువుకుంది. తను ఇయుకి పరిచయమైన తర్వాత ఎందరో అక్కలు, అన్నలు, చెల్లెళ్ళు, తమ్ముళ్ళు, దేవుడిచ్చిన తల్లిదండ్రులు ఉన్నారు. ఈ పాప నాకు, అక్కకు దేవుడిచ్చిన కుమార్తె. మేము చాలా రోజుల నుండి ప్రార్థిస్తున్నాం. ఇది దేవుని చిత్తమే అయితే నువ్వు ఆమెకు ఫిజికల్‌గా, స్పిరుచ్యువల్‌గా కూడా ఎంతో సపోర్ట్‌ను ఇవ్వగలవు. తను ఎంతో యాక్టివ్‌గా మినిస్ట్రీ పనులు చూస్తుంది. ఒక ప్రైవేట్ కాలేజీలో పనిచేస్తూ కొన్ని కాంపిటీటివ్ ఎగ్జామ్స్‌కు ప్రిపేర్ అవుతూ ఉంది, అని అన్న చెప్పుకుంటూ పోతున్నాడు.

బయోడేటాను చూస్తూ, అన్న మాటలు వింటున్న నాకు నా కలల ప్రపంచం ఒక్కసారిగా కూలినట్లయ్యింది. తన ఊహల్లో ఉన్న అమ్మాయికున్న లక్షణాలు లేవు. తుళ్ళే గోదావరిలాగా లేకపోయినా నెమ్మదిగా సాగే ప్రవాహంలాగానైనా ఉండాలనుకున్నాను. కానీ అన్నింటికన్నా మిన్నగా యేసుక్రీస్తును తన సొంత రక్షకునిగా అంగీకరించింది. కొంచెం టెన్షన్, కొంచెం అసంతృప్తిగా ఉన్న నావైపు చూస్తూ ప్రార్థన చేసుకో తమ్ముడూ! దేవుడు గైడ్ చేస్తుండగా దేవుని చిత్తానికి లోబడు. టైం కావాలన్నాను. కావల్సినంత టైం తీసుకొని ప్రార్థనలో పెట్టు అని అన్న వెళ్ళిపోయాడు. అయిష్టంగానే ప్రార్థన చేసుకొని బయటకు వెళ్ళబోతుంటే అమ్మ నుండి ఫోను... అమ్మ ఏమి మాట్లాడుతుందో ఊహించా. అనుకున్నట్లుగానే ఏమి ఆలోచించావు అంది. (అమ్మ, నాన్నలు తెచ్చిన సంబంధం గురించి) వెంటనే గుర్తొచ్చింది. బంధువుల అమ్మాయి, ఆమె నాన్నగారు సెంట్రల్ గవర్నమెంట్‌లో ఉన్నతస్థాయి ఉద్యోగి, ఒకటే కూతురు. ఉన్న ఆస్థి అంతా అమ్మాయికే. అమ్మాయికి అందము కూడా తక్కువేమీ లేదు, నాకు, మీ నాన్న గారికి ఇష్టమే, కానీ నీకిష్టమయితేనే, అన్ని విషయాలు

ఒకదాని వెంట ఒకటి గుర్తొచ్చాయి. అన్నకు చెప్పినట్లే ఇంకా కొంచెము టైం కావాలన్నా. నాన్నకు... త్వరగా ఏ విషయము చెప్పు... అని ఫోన్ డిస్‌కనెక్ట్ చేసింది.

బయటికి వెళ్ళాలనిపించక మళ్ళీ రూంకొచ్చి తీవ్రంగా ఆలోచిస్తున్నాను. మనసంతా గందరగోళంగా ఉంది. అలా చాలా రోజులే గడిచాయి....

అమ్మానాన్నలు తెచ్చిన సంబంధం, ప్రభాకర్ అన్న తెచ్చిన సంబంధం రెండింటి గురించి ప్రార్థిస్తున్నా. దేవుడు అమ్మానాన్నలు తెచ్చిన సంబంధం విషయంలో చాలా స్పష్టంగా మాట్లాడుతున్నాడు. వెలుగుతో చీకటికి ఏమాత్రం పొత్తు కుదరదని ఖండిస్తున్నాడు. కారణం ఆమె నామకార్థ క్రైస్తవురాలు. ఒక్క రక్షణ విషయములో తప్ప మిగతా విషయాలు బాగానే ఉన్నాయి అన్పించాయి. ప్రమిద విషయంలో తనవాళ్ళెవరూ లేరు. టోటల్‌గా తను అనాథ, ఒకవేళ ఈ అమ్మాయినే నీవు చేసుకోవాలంటే తనకు సంబంధించిన కనీస విషయాలు, డెలివరీ... ఇవన్నీ ఎవరు చూస్తార్రా? అంది అమ్మ. ఈ విషయం నేనూ... ఆలోచించా నాకున్న డౌట్స్ అన్నీ అన్నతో షేర్ చేసుకోవాలనుకున్నాను. అన్న చాలా డిటైల్డ్‌గా అన్ని విషయాలు డిస్‌కస్ చేశాడు.


విద్యార్థి పరిచర్య దర్శనం కలిగి, పనిపట్ల భారం కలిగిన వ్యక్తిని జీవితంలోనికి ఆహ్వానిస్తే ఆ గృహాలు తెరచిన గృహాలుగా ఉంటాయి, వారే విద్యార్థులను గైడ్ చేయగలరు. వారి దాంపత్య జీవితం కూడా విద్యార్థులకే గాక, సమాజానికి, సంఘానికి మాదిరికరంగా ఉంటుంది. సేవలో ఒకరినొకరు ప్రోత్సహించుకుంటారు. చేయూత నిస్తారు. కలిసి ప్రార్థిస్తారు. వారి పిల్లలను మంచి ఇయు స్టూడెంట్స్‌గా తీర్చిదిద్దగలుగుతారు... చెప్తూ ఉంటే కాబోయే భార్యలో నేను కోరుకున్న లక్షణాలు గుర్తుకొచ్చాయి. దేవుడు నా హృదయంలోని గలిబిలిని అణచి ప్రశాంతతను ఇవ్వడం గమనించాను. నా మౌన ధ్యాన సమయంలో, సంఘంలో పాస్టరు గారు చెప్పిన వాక్యం ద్వారా దేవుడు తన చిత్తాన్ని రూఢీ పరచాడు. తుళ్ళే గోదారిలో కొట్టుకొని పోవడం కంటే ప్రశాంతంగా సాగే సెలయేరులో తడిసి ముద్దవడం చాలు అన్పించి అన్నకు ఒకే చెప్పాను.

తర్వాత ప్రమిదతో ఆనందకరమైన జీవితంలో అమ్మ చెప్పిన కనీస విషయాలు... డెలివరీ ఏవీ ప్రాబ్లం కాలేదు... అమ్మనే దగ్గరుండి తల్లిలా అన్ని విషయాలు చూసింది. నా కొరకు ఎంతగానో ప్రార్థించి, మంచి భార్యను సజెస్ట్ చేసిన అన్నకు, మంచి భార్యను నాకిచ్చిన దేవునికి నిండార కృతజ్ఞతలు తెల్పింది నా హృదయం.

**– సహోదరి శ్యామలా కృపారావు, ఎ.జి. జోన్**

## Library / – లైబ్రరీ




**Name of the book - Your Mind Matters'**
Author - Rev. Dr. John Stott
Pages - 56 Pages
Publishers - The Union of Evangelical Students of India, P.O. Box 1030, Chennai - 600010.

Rev. Dr. John Stott explains clearly why the mind is important for the christian life in this world and age. He described the place of the mind in believers life under the following four headings. 1. Keen but clueless, 2. Why use our minds ?, 3. The mind in the Christian life, 4. Acting on our knowledge. He concludes this valuabel book by stating - not for a dry, intellectual Christianity - but for devotion set on fire by truth.

This book is a valuable treasure to know, understand and experience the place of mind in our lives.

For copies - UESI National Office,P.O. Box 1030, 19/10 Millers Road, Kilpank, Chennai - 600010,Tamilnadu.

– సహా. క్రాంతి కుమార్, నాచారం జోన్.

# e. You .... మైండ్ మేటర్స్

– సమకాలీన సమస్య

1906వ సంవత్సరం... శీతాకాలం... శాన్‌ఫ్రాన్సిస్కోలో భూకంపం వచ్చింది. అంతర్జాతీయ విపత్తుగా SDS సంస్థ వారు గుర్తించారు. సాంకేతిక పరిజ్ఞానం యొక్క భవిష్యత్తు గురించి బ్రిటన్‌కు చెందిన 'పంచ్' వార్తాపత్రిక 26, డిసెంబరు 1906లో ఒక కార్టూన్‌ను ప్రచురించింది.

1907వ సంవత్సరం కోసం భవిష్యత్ సూచనలు అనే శీర్షిక క్రింద అది ఒక కార్టూన్ బొమ్మ. చక్కటి దుస్తులు ధరించుకుని లండన్ పార్కులో కూర్చుని ఉన్న ఎడ్వర్టియన్ జంట ఆ బొమ్మలో కనిపిస్తుంది. వేరువేరుగా కూర్చుని ఉన్న స్త్రీ, పురుషుడు, వారి తలపై యాంటెన్నా, ఒడిలో నల్లని పెట్టెలు, వానిలో నుండి భూమిలోనికి చొచ్చుకుపోయిన టెలిగ్రాఫిక్ రీలు కనిపిస్తుంది. ఆ కార్టూన్ క్రింద ఈ విధంగా వ్రాయబడి ఉంది. ఈ ఇద్దరు వ్యక్తులు సంభాషణ లేకుండా విడివిడిగా కూర్చుని ఉన్నారు. స్త్రీ ఒక ప్రణయానికి సంబంధించిన సందేశం అందుకుంటుంది. పురుషుడు పరుగు పందెమునకు సంబంధించిన ఫలితాలు అందుకుంటున్నాడు. కార్టూనిస్టు హాస్యం పండాలని ఎదురు చూస్తున్నాడు. ఆ రోజుల్లో అది ఎవరికీ అర్థం కాలేదు. కానీ ఈ రోజు ఆ కార్టూను చిత్రం భవిష్యత్తును గూర్చి తెలిపినట్లుగా స్పష్టమవుతుంది. ఇది ప్రచురించిన శతాబ్ద కాలం తరువాత స్టీవ్‌జాబ్స్ మొదటి ఐఫోనును ఆవిష్కరించాడు. మనం ఎక్కడైనా కూర్చుని ఆహ్లాదకరమైన సందేశాలు, పోటీఫలితాలను పొందడమే కాక ప్రపంచ జ్ఞానాన్ని మన బొటనవ్రేలుతో వాస్తవ ప్రపంచంలోకి తొంగి చూస్తున్నాము.

సాంకేతిక పరిజ్ఞానం అనేది మానవ మానసిక సంబంధాలకు సమస్య తీసుకువస్తుందని పంచ్ పత్రిక ఒక పంచ్ విసిరినట్లు ప్రకటించింది.

క్రీ.శ. 59 అక్టోబరు 5న 180 అడుగుల పొడవు, 45 అడుగుల వెడల్పు, 44 అడుగుల ఎత్తుగల అలెగ్జాండ్రియా పట్టణపు ఓడ 276 మందితో 2600 టన్నుల బరువుతో ఈజిప్టు నుండి రోమ్ పట్టణానికి ధాన్యం తీసుకువెళ్తుంది. ఈ ధాన్యం రవాణా చాలా ప్రాముఖ్యమయినది. సీజర్ తన ప్రజలలోని తిరుబాటును అణచివేయడానికి, తమ అసంతృప్తికరమైన పరిపాలనకు ఎదురు తిరగకుండా ఉండడానికి కొన్ని క్రీడలు నిర్వహిస్తున్నాడు. ఈ క్రీడలలో వినోదం మరియు ఆ ధాన్యంతో తయారుచేసే ఆహార సరఫరా సమృద్ధిగా ఉంటుంది.

ప్రజలపై శారీరక బానిసత్వం కంటే మానసిక బానిసత్వం రోమ్ పట్టణంలోని ప్రజలపై ఎక్కువ ప్రభావం చూపుతుందని సీజర్‌కు తెలుసు. ఈ ఆధునిక ప్రపంచంలో కూడా మానసిక బానిసత్వం కూడా ఎక్కువగా ప్రభావం చూపుతుంది. మానవుడు ఆధునిక శాస్త్ర పరికరాలకు అతుక్కుపోతున్నాడు.

17వ శతాబ్దానికి ముందు కండ బలంతో మనిషి పనిచేసాడు. 18 నుండి 19వ శతాబ్దం వరకు యంత్రశక్తితో, 20వ శతాబ్దంలో మైండ్ పవర్‌తో పని చేస్తున్నాం. 21వ శతాబ్దం నుండి డేటా మరియు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (కృత్రిమ మేధ)తో పనిచేయబోతున్నాం.

ఉదాహరణకు FOMO (Fear Of Missing Out) సాంకేతిక పరిజ్ఞానం యొక్క పురోగతి ద్వారా ఇటీవల అభివృద్ధి చెందుతున్న మానసిక రుగ్మతగా గుర్తించబడింది. అందుకే బహుళజాతి కంపెనీలు AI కృత్రిమ మేధ ఆధారిత రిక్రూట్‌మెంట్ ప్రక్రియను ప్రారంభించాయి. AI ప్రక్రియ అభ్యర్థుల నాణ్యతను కనిపెట్టడంలో ఖచ్చితత్వాన్ని పాటిస్తుంది. దీనికి కారణం ఎక్కువ మంది స్మార్ట్‌ఫోన్ వైట్ స్క్రీన్‌కు




గాలం లాగా తగిలించబడ్డారు. వారు తమ యొక్క హ్యూమన్ పొటెన్షియల్‌ను (మానవ నైపుణ్యం) కొన్ని సోషల్ ప్లాట్‌ఫామ్స్‌కు (సామాజిక వేదికలకు) కట్టిపడేసుకున్నారు. ఇది ఇతరుల వర్చువల్ (సహజ) ప్రపంచంలో వారిని రాజులుగా చేస్తుంది. వారు కృత్రిమ మేధస్సు యొక్క ఒక రూపం. వారు వారి మెదడు యొక్క సామర్థ్యంపై ఆధారపడడం లేదు. సృజనాత్మక సామర్థ్యంపై కూడా ఆధారపడడం లేదు. కారణం, వైట్ స్క్రీన్‌కు అంటుకుపోయి అన్ని సామర్థ్యాలు దానిపై పెట్టారు. ఇది ఒక వ్యసనం 'డొపమైన్ హార్మోన్ ఎడిక్షన్' ఏకాగ్రతకు బదులుగా ఎడిక్షన్‌కు మన మనస్సును మనమే బానిసలుగా చేస్తున్నాం. అందుకే 21వ శతాబ్దం AI శతాబ్దంగా అవతరించనుంది.

ఒక వ్యక్తి బాగా 'సారా' త్రాగుతుంటే అతడిని 'సారా'కు బానిస అంటాము. వాడవలసిన దానికంటే ఎక్కువగా ఫోన్ వాడితే అతడిని ఫోన్‌కు బానిస అనడంలో ఏమాత్రం సందేహం లేదు. గుండె ఛిద్రమైన ఈ ప్రపంచంలో మనుష్యులు వారి వారి ఫోన్ నోటిఫికేషన్స్‌కు బానిసలు, గాసిప్‌లకు బానిసలు, స్టేటస్ పెట్టి ఎంతమంది చూసారో అన్నదానికి బానిసలు... దీని వలన ఒకరిలో దాగి ఉన్న ఇద్దరిని బ్యాలెన్స్ చేయ్యాల్సి వస్తుంది. ఒకరు సోషల్ లైఫ్ (సామాజిక జీవితం)లో పర్‌ఫెక్ట్... మరొకరు నిజజీవితంలో ఎత్తు పల్లాలను చూస్తూ సాగిపోయే సాదాసీదా వ్యక్తి. ఇందులో విశ్వాసులకు మినహాయింపు ఏమీ లేదు.

అందుకే పంచ్ పత్రిక చేసిన హెచ్చరిక, సీజర్ అమలు చేసిన వికృత నీతి మానసిక బానిసత్వానికి ప్రోత్సాహకాలు అని తెలుస్తుంది.

లోబడడానికి దేనికి అప్పగించుకుంటామో, దేనికి లోబడతామో దానికి బానిసలం అవుతామని మీరు ఎరుగరా అని పౌలు వేసిన ప్రశ్న మారుమ్రోగుతుంది.

సముద్రంలోని రహస్యలోకాల్లోకి సాగిపోయిన ఓడదారిలో మిగిలిన నురగలాగా నీ జీవితంలో అప్పుడప్పుడు 'పాపం' ఈ ఫోన్ ద్వారా పురివిప్పుకుంటుంది. ఎండకు ఎండి, వానకు తడిసి బిగుసుకుపోయిన మర్రి ఊడల్లాంటి ప్రాచీన స్వభావాన్ని ఈ ఫోన్‌తో నిద్ర లేపుతూ దానికి మరలా... మరలా బానిసలం అవుతున్నాము.

విద్యార్థి నాయకుడా! జాగ్రత్త... నవీన స్వభావం మసకబారుతుందేమో. ఇయులో ఉన్న నీవు ఒకసారి గమనించు.... లోకానికి వెలుగై ఉన్న నీవు ఆ వెలుగును మరలా ప్రకాశవంతంగా వెలగనివ్వు. అందుకే దావీదు మహారాజు 'ఆయన నా పాదములను వలలో (నెట్) నుండి విడిపించును అని, నన్ను చిక్కించుకొనుటకై శత్రువులు రహస్యముగా పెట్టిన వలలో (నెట్) నుండి నన్ను తప్పించుము అని దేవునికి మొర్ర పెట్టాడు.

ఫోన్ నీ జీవితంలో మో'బయలు'గా మారిందేమో! గద్దించే మనస్సాక్షికి గడగడలాడక హద్దు మీరిపోయావేమో! ఎరిగి ఎరిగి చెడిపోతివి మనసా, ఇక నీ దెక్కవరు అని, వద్దు మనసా... నీ బుద్ధి కురచ అని ఒప్పుకొని క్రీస్తు చెంతకు వస్తే ఎంతో మంచిది.




# అక్టోబర్ 2019 ప్రార్థనాంశాలు

## ఈస్ట్ తెలంగాణా

రీజనల్ కో–ఆర్డినేటర్ – Bro. Venu
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: ఖమ్మం – సహో. దయాకర్
వరంగల్ – సహో. యం. అనీల్
స్టాఫ్: సహో. రాజేష్ దాసరి
స్టాఫ్ కో–ఆర్డినేటర్ సహో. ఎల్. శ్రీధర్
గ్రాడ్యుయేట్ హెల్పర్:సహో. కె. కిరణ్ కుమార్,

**ఎన్ఐటి వరంగల్ :**

4 బిబియస్‌లు (1 గర్ల్స్, 3 బాయ్స్) స్టార్ట్ అయినందుకు మరియు ఆగష్టు 31న ప్లాన్ చేసిన ఇనాగరల్ కొరకై, న్యూ కాంటాక్ట్స్‌ను బట్టి, ఇయు దర్శనం కలిగిన విద్యార్థులు జాయిన్ అవ్వడాన్ని బట్టి స్తుతించండి.

న్యూ ఇబియస్ సెల్స్ క్రమంగా కొనసాగునట్లు, ఎంపిసిలు ఎఫెక్టివ్‌గా ఉండునట్లు, బైబిల్ స్టడీకి అటెండ్ అవుతున్న నలుగురు ఇంటర్నేషనల్ స్టూడెంట్స్ నిమిత్తం ప్రార్థించండి.

**స్టేషన్ ఘనపూర్ :**

యస్సీ హాస్టల్ విద్యార్థులకు ఇబియస్ స్టార్ట్ అగునట్లు ప్రార్థించండి.

**జనగాం :**

యస్టీ హాస్టల్ విద్యార్థులకు ఇబియస్ స్టార్ట్ అగునట్లు ప్రార్థించండి.

**రాంపూర్ :**

వి.ఎన్.ఆర్. పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు ఇబియస్ స్టార్ట్ అగునట్లు ప్రార్థించండి.

**వరంగల్ :**

జరిగిన గాస్పల్ ఈవెనింగ్స్, బాయ్స్ మరియు గర్ల్స్ ఇ–కాంప్స్, సిస్టర్ పావని హైదరాబాద్ ట్రాన్స్‌ఫర్ అగుటను బట్టి స్తుతించండి.

ఇసి ఫాలో అప్, ఇ.బి.యస్. మరియు బి.బి.యస్. అర్థవంతంగా జరుగునట్లు, విద్యార్థుల చదువు మరియు ఆత్మీయ ఎదుగుదల, అనేక కళాశాలలలో నూతనంగా బైబిల్ స్టడీస్ స్టార్ట్ అగునట్లు ప్రార్థించండి.

## నార్త్ తెలంగాణా

రీజనల్ కో–ఆర్డినేటర్: సహో. కె. శ్రీనివాస్
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: అదిలాబాద్ – సహో. లూథర్ కింగ్
కరీంనగర్ – సహో. డి. రాము
స్టాఫ్: కరీంనగర్ – సహో. ఎన్. మోహన్
స్టాఫ్‌కో–ఆర్డినేటర్ : – సహో. నెహెమ్యా

**జెఎన్టియు మంథని :**

జరిగిన ఇ–క్యాంప్‌లో నలుగురు స్టూడెంట్స్ రక్షింపబడినందుకు, ప్రతిరోజూ జరుగుచున్న ఫ్యామిలీ గాదరింగ్, ఫస్ట్ ఇయర్ స్టూడెంట్స్ 10 మంది యాడ్ అగుటను బట్టి స్తుతించండి.

న్యూ స్టూడెంట్స్ దేవునిలో స్థిరపడునట్లు, జరగనున్న ప్రోగ్రామ్స్ (ఇవాంజెలిజం వర్క్ షాప్, సి.ఎం.ఓ.పి, ఇసి ఫాలోఅప్, బిలీవర్స్ రిట్రీట్) కొరకు, బ్రదర్ అరవింద్ స్వామి స్పిరుచ్యువల్ లైఫ్ మరియు కుటుంబ రక్షణ, బ్రదర్ ప్రకాష్ ఆర్.ఆర్.బి ఎగ్జాం నిమిత్తం ప్రార్థించండి.

## వెస్ట్ తెలంగాణా

రీజనల్ కో–ఆర్డినేటర్: సహో. ఆర్. వినయ్ కుమార్
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: నిజామాబాద్ – సహో. జి. మహారాజ్
మెదక్ – సహో. పి. నరేంద్ర
స్టాఫ్: కామారెడ్డి – సహో. కె. రవికుమార్
సంగారెడ్డి – సహో. సి.హెచ్. ప్రభాకర్
గ్రాడ్యుయేట్ హెల్పర్ సహో. డి. సుధాకర్

**మెదక్ :**

జరిగిన ఇ–క్యాంప్, అటెండ్ అయిన డిగ్రీ స్టూడెంట్ బట్టి స్తుతించండి.

ఇ–క్యాంప్ అటెండ్ అయిన విద్యార్థుల ఫాలో అప్, గర్ల్స్ మినిస్ట్రీ, సిస్టర్ అనూష సుఖ ప్రసవం, బ్రదర్ వెంకట రత్నం ఆరోగ్యం నిమిత్తం ప్రార్థించండి.

**నిజామాబాద్ జోన్ 1:**

జరిగిన ఇవాంజెలిస్టిక్ క్యాంప్ బట్టి, ఫాలో అప్స్,

క్రమంగా అర్థవంతంగా జరుగుచున్న ఇబియస్ మరియు బిబియస్ లను బట్టి స్తుతించండి.

సభ్యులందరి ఆత్మీయ ఎదుగుదల కొరకు, క్వయిట్ టైం మరియు దేవునితో మంచి సంబంధం కలిగి ఉండునట్లు, ఇసి క్యాంప్‌కు అటెండ్ అయిన విద్యార్థులందరి నిమిత్తం ప్రార్థించండి.

**సంగారెడ్డి :**

బ్రదర్ నరేంద్రకు దేవుడు అనుగ్రహించిన నూతన గృహం, సిస్టర్ శ్రీజకి వచ్చిన బిఎడ్ సీట్, బ్రదర్ సాంబిరెడ్డి సిస్టర్ పార్వతిలకు దేవుడు అనుగ్రహించిన కుమారుని బట్టి, జరిగిన ఇ-క్యాంప్ కొరకు, సిస్టర్ భాగ్య, సిస్టర్ సిప్పోరాలకు వచ్చిన బిఎడ్ సీట్ బట్టి స్తుతించండి.

సిస్టర్ లావణ్య సుఖప్రసవం నిమిత్తం, కిడ్నీ స్టోన్స్‌తో బాధపడుచున్న దాసన్న కొరకై, గ్రాడ్యుయేట్ హెల్పర్ బ్రదర్ సుధాకర్ మరియు అతని తండ్రిగారి ఆరోగ్యం కొరకు, బ్రదర్ రాజకుమార్ న్యూ జాబ్ కొరకు, కాలి సమస్యతో బాధపడుచున్న బ్రదర్ రాజురెడ్డి తండ్రిగారైన హనుమంత రెడ్డి గారి కొరకు, బ్రదర్స్ పండరీ, నవీన్, దయాకర్ ఆరోగ్యం మరియు చదువు నిమిత్తం, బ్రదర్ శ్రీకాంత్ ఆరోగ్యం కొరకు, గర్ల్స్ మినిస్ట్రీ నిమిత్తం, ఎస్.టి. హాస్టల్‌లో గర్ల్స్ బిబియస్ స్టార్ట్ అగునట్లు, బిసి హాస్టల్‌లో బైబిల్ స్టడీస్ కొనసాగునట్లు ప్రార్థించండి. స్టాఫ్ బ్రదర్ ప్రభాకర్ కుటుంబం కొరకు ఆరోగ్యం, ప్రయాణం, అసైన్‌మెంట్స్ కోసం ప్రార్థించండి.

**పఠాన్ చెరువు :**

ఇ క్యాంప్ స్టూడెంట్స్ బట్టి, సిస్టర్ మేరీ ట్రైఫేనియాకు దేవుడు అనుగ్రహించిన కుమారుని బట్టి, సెప్టెంబర్ 2న జరిగిన ఫెలోషిప్ రిట్రీట్ కై స్తుతించండి.

ఇయు బైబిల్ స్టడీస్ మరియు ఎం.పి.సి.లు క్రమంగా జరుగునట్లు, సిస్టర్ వజీరా సుఖప్రసవం కొరకు, తలనొప్పితో బాధపడుచున్న సిస్టర్ ఆరోగ్యం కొరకు, స్టూడెంట్ ఇనీషియేటివ్ (చొరవ) కొరకు ప్రార్థించండి.

**సిద్ధిపేట :**

సెప్టెంబర్ 13-15 వరకు జరిగిన ఇ క్యాంప్‌కు హాజరయి ప్రభువును అంగీకరించిన 12 మంది విద్యార్థులను బట్టి ప్రభువును స్తుతించండి.

ఇ క్యాంప్‌కు హాజరయి ప్రభువును అంగీకరించిన విద్యార్థుల ఫాలో అప్ కోసం మరియు క్రమంగా విద్యార్థుల బైబిల్ పఠనం కోసం, స్థానికంగా గ్రాడ్యుయేట్స్ కొరతను ప్రభువు తీర్చునట్లు, బ్రదర్ నాగరాజ్ మరియు బ్రదర్ ప్రకాష్ భవిష్యత్తు, వివాహాల కొరకు, విద్యార్థినుల పరిచర్య ఆరంభించబడుటకు మరియు గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో బైబిల్ స్టడీ ప్రారంభించుటకు ప్రార్థించండి.

## సెంట్రల్ తెలంగాణా

రీజనల్ కో-ఆర్డినేటర్: సహో. బి. దేవరాజ్

డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్: హైదరాబాద్ - సహో. వై సత్యవేలు

రంగారెడ్డి - సహో. సి. శ్రీకాంత్

స్టాఫ్: హైదరాబాద్ - సహో. కె. గాబ్రియేల్

రంగారెడ్డి - సహో. జి. సందీప్

స్టాఫ్‌కో-ఆర్డినేటర్స్: వికారాబాద్ - సహో. సి హెచ్. నాగరాజు

రంగారెడ్డి - సహోదరి ఎలిజబెత్ సొలోమోన్

హైదరాబాద్ - సహో. రాజ్ కుమార్

గ్రాడ్యుయేట్ హెల్పర్స్: రంగారెడ్డి

సహో. బి. రామకృష్ణ, హైదరాబాద్

**విద్యానగర్ :**

రెగ్యులర్ ఇ.జి.యఫ్., ఇసి క్యాంప్ ప్లానింగ్, స్టూడెంట్స్ మరియు గ్రాడ్యుయేట్స్‌కు దేవుడు అనుగ్రహించిన మంచి హెల్త్ బట్టి స్తుతించండి.

కాచిగూడ బాయ్స్ హాస్టల్‌లో జరిగిన గాస్పల్ ఈవెనింగ్ మరియు ఫాలోఅప్ కొరకై, బ్రదర్ జాన్ భూషణం నూతన ఫ్లాట్ మరియు ఆఫీస్‌లో జాబ్ నిమిత్తం స్తుతించండి.

రెగ్యులర్ ఇ.జి.యఫ్., బి.బి.యస్., ఇ.బి.యస్. మరియు ఎం.పి.సి.ల కొరకు, ఇసికి అటెండ్ అయిన విద్యార్థుల ఫాలో అప్, గ్రాడ్యుయేట్స్ జాబ్ మరియు మినిస్ట్రీని బాలెన్స్ చేయునట్లు, సింగిల్ గ్రాడ్యుయేట్ల వివాహం మరియు సెటిల్మెంట్, బ్రదర్ భీమేశ్ తల్లిదండ్రులు మరియు సోదరి యొక్క పోస్ట్‌సర్జరీ హీలింగ్ నిమిత్తం ప్రార్థించండి.

ఇసి క్యాంప్ స్టూడెంట్స్ బాయ్స్ -10, గర్ల్స్ -5, సీనియర్ స్టూడెంట్స్ ఆత్మీయ ఎదుగుదల నిమిత్తం, బైబిల్ స్టడీస్ క్రమంగా జరుగునట్లు, బ్రదర్ యాకుబ్ కుటుంబ రక్షణ, బ్రదర్ భీమేశ్ ఫ్యామిలీ హెల్త్ నిమిత్తం ప్రార్థించండి.

**వికారాబాద్ :**

ఆగస్ట్ నెలలో 23, 24, 25 తారీఖులలో వికారాబాద్‌లో ఇసి నిర్వహించడానికి దేవుడు చేసిన సహాయాన్ని బట్టి, ఈ క్యాంప్ ద్వారా 16మంది నూతన విద్యార్థులకు సువార్త అందించడాన్ని బట్టి, విద్యార్థి పరిచర్యలో గ్రాడ్యుయేట్స్, స్టూడెంట్స్ ఇన్వాల్వ్ అయినందుకు, సహో. యాదగిరికి వచ్చిన ప్రమోషన్‌ను బట్టి, బ్రదర్ చందుకు దేవుడు కాకతీయ యూనివర్సిటీలో పిజి చదువుటకు చేసిన సహాయాన్ని బట్టి స్తుతించండి.

ఇసికి అటెండ్ అయిన స్టూడెంట్స్ ఫాలో అప్ కొరకు, జాబ్‌కు రిజైన్ చేసిన బ్రదర్ నందు భవిష్యత్తు కొరకు, విద్యార్థులు చదువు పట్ల ఆసక్తి కలిగి వారికి ఉన్న బ్యాక్‌లాగ్స్ క్లియర్ చేసుకొను లాగున, ఈ నెలలో జరిగే పరిచర్య ఫాలో అప్, ఇ.జి.యఫ్., బి.బి.యస్.లు అర్థవంతంగా జరుగు లాగున, గ్రాడ్యుయేట్లు మరియు స్టూడెంట్స్ అందరూ అర్థవంతమైన క్వయిట్ టైం కలిగి ఉండులాగున ప్రార్థించండి.

**సైదాబాద్ :**

టి.కే.ఆర్ మరియు ఎం.వి.యస్.ఆర్. కాలేజీలలో మరియు కొన్ని గర్ల్స్ హాస్టల్స్‌లో జరిగిన ఫ్రెండ్‌షిప్‌డే ప్రోగ్రాం బట్టి, బ్రదర్ అన్వేష్ మరియు సిస్టర్ అమూల్యకు దేవుడు అనుగ్రహించిన బాబును బట్టి, బ్రదర్ శ్రీనివాస్‌కు వచ్చిన సెంట్రల్ గవర్నమెంట్ జాబ్ కొరకు, సిస్టర్ గాయత్రి, బ్రదర్ జోయల్‌కు అనుగ్రహించిన బిడ్డను బట్టి, బ్రదర్ జ్ఞానరాజ్ ఆరోగ్యం కోలుకున్నందులకై స్తుతించండి.

ఫాలో అప్ ప్రోగ్రామ్స్ కొరకు, బి.బి.యస్., ఎం.పి.సి.లు క్రమంగా జరుగునట్లు, బ్రదర్ జ్ఞానరాజ్ సంపూర్తిగా కోలుకొనునట్లు, రెగ్యులర్‌గా కాంట్రిబ్యుట్ చేయగలుగునట్లు, బ్రదర్ చిట్టిబాబు గృహంలో బైబిల్ స్టడీస్ నిర్వహించబడునట్లు ప్రార్థించండి.

**కూకట్‌పల్లి :**

సెప్టెంబర్ 2న జరిగిన బిలీవర్స్ రిట్రీట్‌కు 9 మంది స్టూడెంట్స్ అటెండ్ అయినందులకు, గ్రాడ్యుయేట్ ట్రైనింగ్‌కు అటెండ్ అయిన గ్రాడ్యుయేట్స్ కొరకు, చెర్రీ ఆనంద్‌కు అనుగ్రహించిన జాబ్ కొరకు, జెఎన్‌టియు ప్రొఫెసర్ బ్రదర్ సుదీర్ కుమార్ ఎపి ఉన్నత విద్యా మండలి సెక్రటరీగా నియమించబడినందుకై స్తుతించండి.

సెప్టెంబర్‌లో జరుగనున్న బాయ్స్ మరియు గర్ల్స్ ఇసి క్యాంప్‌ల కొరకు, బిటెక్ ఫస్ట్ ఇయర్ స్టూడెంట్స్ అటెండ్ అగునట్లు, ఎంపిసిలు ఎఫెక్టివ్‌గా ఉండునట్లు ప్రార్థించండి.

**శంకరపల్లి :**

ఇ–క్యాంప్‌కు అటెండ్ అయిన 30 మందికి పైగా గర్ల్స్‌ను బట్టి స్తుతించండి.

మినీ ఇ–క్యాంప్‌కు అటెండ్ అయిన గర్ల్స్ ఫాలోఅప్ కొరకు, బ్రదర్ పరమేష్ తండ్రి గారి ఆరోగ్యం కొరకు, గ్రాడ్యుయేట్స్ అందరు ఇయు దర్శనం కలిగి పరిచర్యలో పాలుపొందునట్లు ప్రార్థించండి.

**హయత్ నగర్ :**

సిస్టర్ స్నేహ హైదరాబాద్‌నకు ట్రాన్సఫర్ అయినందుకు, బ్రదర్ రంగారావు పిల్లల ఆరోగ్యం, బ్రదర్ పాల్‌కు దేవుడు అనుగ్రహించిన కుమారుని బట్టి స్తుతించండి.

బ్రదర్ పాల్ గవర్నమెంట్ జాబ్ కొరకు, సిస్టర్ సంధ్య ఆరోగ్యం, బ్రదర్ కోటేశ్వరరావు కొరకు, సిస్టర్ రత్న ఎగ్జాం మరియు పిల్లల స్టడీస్ నిమిత్తం, లక్ష్య కాలేజీలో పెండింగ్ శాలరీ, గర్ల్స్ మినిస్ట్రీ మరియు ఇ.జి.యఫ్. నిమిత్తం ప్రార్థించండి.

**మల్కాజ్‌గిరి :**

సిస్టర్ బ్యూలా హుస్సేన్ సేఫ్ డెలివరీ మరియు దేవుడు అనుగ్రహించిన ఇద్దరు కవల కుమార్తెలను బట్టి స్తుతించండి.

ఇసి క్యాంప్‌నకు అటెండ్ అయిన ఏడుగురు గర్ల్స్ స్థిరపడునట్లు, క్రమంగా అర్థవంతంగా ఇజియఫ్ జరుగునట్లు, ఎంపిసి సెల్స్ క్రమంగా జరుగునట్లు, మానసిక వ్యాధితో బాధపడుచున్న సిస్టర్ హవీలా యొక్క సహోదరుని ఆరోగ్యం నిమిత్తం ప్రార్థించండి.

**బోయినపల్లి :**

సహోదరుడు యాకుబ్ కుమారుడి ఆరోగ్యం. సహోదరుడు ఆది తల్లిగారి ఆరోగ్యాన్ని బట్టి, బ్రదర్ నరసింహ రాజు కుమారులు నిఖిల్ జస్వంత్ స్వస్థతను బట్టి, బ్రదర్ కృష్ణయ్య ఫ్యామిలీని, యుకెలో వారి కుటుంబం ద్వారా దేవుడు జరిగించిన పరిచర్య, దేవుడు వారికిచ్చిన ఆరోగ్యం, కుటుంబం తిరిగి ఇండియాకు రావడానికి దేవుడు చేసిన సహాయాన్ని బట్టి, జరిగిన ఇసికి వెళ్లిన స్టూడెంట్స్ స్టీఫెన్, ఎఫ్రాయిము, జాషువా, జోనాథాన్, హన్న, శాంతి, రాహుల్, ఉమాదేవి, షైనీ, డై జి, నిస్సి, సిద్ధార్థ్, అభిషేక్‌ను బట్టి, జరిగిన బీటెక్ మిడ్ ఎగ్జామ్స్, రెగ్యులర్‌గా జరుగుతున్నటువంటి కొంపల్లి బి.బి.ఎస్., ఇ.బి.ఎస్., రెగ్యులర్‌గా జరుగుతున్నటువంటి బోయినపల్లి బిబిఎస్‌ను బట్టి స్తుతించండి.

సహోదరి ఇలాపన నానమ్మ స్వస్థత కొరకు, సహోదరుడు యాకోబు తండ్రిగారి స్వస్థత కొరకు, సహోదరుడు నరేష్ ఎంటెక్ ప్రాజెక్ట్ కొరకు, సీనియర్ అడ్వైజర్ కుటుంబం, బిటెక్ మిడ్ ఎగ్జామ్స్ రిజల్ట్స్ కొరకు, బ్రదర్ రాహుల్ ప్లేస్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రాం అండ్ ఎగ్జామ్, ప్రాజెక్టు కొరకు, జోన్‌లో గర్ల్స్ మినిస్ట్రీ వృద్ధి చెందేలాగున, మైక్రో ప్రేయర్‌సెల్స్ రెగ్యులర్‌గా అర్థవంతంగా జరుగునట్లు, జరగబోయే ఇజిఎఫ్ కమిటీ మీటింగ్ కొరకు, జె జె నర్సింగ్ హెూమ్‌లో జరగబోయే గర్ల్స్ రిట్రీట్ కొరకు, సీనియర్ అడ్వైజర్ ఫ్యామిలీ బ్రదర్ యాకోబు స్వప్న కొరకు ప్రార్థించండి. ఫ్యామిలీని మినిస్ట్రీని బ్యాలెన్స్ చేయడానికి దేవుడు సహాయం చేయాలని, సహోదరీ జెమిమా తల్లి గారి స్వస్థత కొరకు ప్రార్థించండి.

**మేడ్చెల్ :**

రెగ్యులర్‌గా జరుగుతున్న ఇబిఎస్ బట్టి స్తుతించండి.

బ్రదర్ సిద్ధార్థ యొక్క తల్లిగారి స్వస్థత కొరకు,

సిద్ధార్థ స్టడీని మినిస్ట్రీని బ్యాలెన్స్ చేయడానికి దేవుడు సహాయం చేయాలని, మేడ్చల్‌లో జరుగుతున్నటువంటి ఇబిఎస్ గ్రాడ్యుయేట్ ఇంచార్జ్ బ్రదర్ సుబ్బారావు స్టూడెంట్ ఇంచార్జ్ బ్రదర్ సిద్ధార్థ కొరకు, బిలీవర్స్ బైబిల్ స్టడీ ప్రారంభం కావడానికి దేవుడు సహాయం చేయాలని ప్రార్థించండి.

**సనత్ నగర్ :**

ఆగష్టులో జరిగిన ఇ క్యాంప్, సెప్టెంబర్ 2 న జరిగిన టెస్టిమోని రిట్రీట్ బట్టి స్తుతించండి.

స్టూడెంట్స్ ఇబియస్ క్రమంగా అటెండ్ అగునట్లు, ఫాలో అప్ కొరకు, నేచర్ క్యూర్ గర్ల్స్ బైబిల్ స్టడీ రీస్టార్ట్ అగునట్లు, సింగిల్ గ్రాడ్యుయేట్ల సెటిల్మెంట్, అక్టోబర్ డిటి క్యాంప్ కొరకు, గ్రాడ్యుయేట్లు స్టూడెంట్స్‌ని నెలలో ఒక్కసారైనా మీట్ అగునట్లు, గవర్నమెంట్ జాబ్స్‌కు ప్రిపేర్ అగుచున్న వారి నిమిత్తం ప్రార్థించండి.

**బిహెచ్ఇఎల్ :**

బాయ్స్ మరియు గర్ల్స్‌కి జరిగిన ఇ కాంప్స్, మియాపూర్ మరియు అమీనాపూర్‌లలో స్టార్ట్ అయిన నూతన బైబిల్ స్టడీస్ బట్టి స్తుతించండి.

ఫాలో అప్ కొరకు, క్రమంగా జరగని బైబిల్ స్టడీస్ కొరకు, సభ్యులందరి ఆరోగ్యం మరియు సిస్టర్ నిస్సి సుఖప్రసవం నిమిత్తం ప్రార్థించండి.

**సైనిక్‌పురి :**

జరిగిన ఇ – క్యాంప్, బిలీవర్స్ రిట్రీట్, గర్ల్స్ ఫాలోఅప్, సభ్యులందరికీ దేవుడు అనుగ్రహిస్తున్న మంచి ఆరోగ్యం బట్టి స్తుతించండి.

ఫాలో అప్ ప్రోగ్రాం, మైక్రో ప్రేయర్ సెల్స్ బిబియస్ ఇబియస్ క్రమంగా జరుగునట్లు, స్టూడెంట్స్ మరియు గ్రాడ్యుయేట్లు అర్థవంతమైన క్వయిట్ టైం కలిగి ఉండునట్లు ప్రార్థించండి.

**ఘటకేసర్ :**

జరుగుచున్న బైబిల్ స్టడీస్, స్థానిక సంఘంతో గల మంచి సంబంధాన్ని బట్టి, సిస్టర్ సౌమ్య మణికుమార్‌కు దేవుడు అనుగ్రహించిన కుమార్తె కొరకై స్తుతించండి.

స్టూడెంట్స్ ఆత్మీయ ఎదుగుదల, గ్రాడ్యుయేట్లు పరిచర్యలో చురుకుగా పాల్గొనునట్లు, అప్ కమింగ్ ప్రోగ్రామ్స్, బ్రదర్ స్వామిలత కుటుంబంలో దేవుడు బిడ్డలను అనుగ్రహించునట్లు, సభ్యులందరి ఆరోగ్యం నిమిత్తం ప్రార్థించండి.

**ఓయు జోన్ :**

బ్రదర్ కళ్యాణ్‌కు పంచాయతీ సెక్రటరీగా వచ్చిన జాబ్‌ను బట్టి, సెప్టెంబర్ 10 న జరిగిన ఫాలో అప్, బ్రదర్ సజ్జన్ కుమారుడు రాబిన్‌కు ప్రమాదంలో దేవుడు అనుగ్రహించిన కాపుదల కొరకు, బ్రదర్ అంజిబాబు కుమార్తె నిత్యకు ఇచ్చిన స్వస్థత కొరకై, సిస్టర్ అరుణ భారతి తల్లిగారి ఆపరేషన్ విజయవంతంగా జరుగుటను బట్టి స్తుతించండి.

బ్రదర్ శామ్యూల్ తండ్రి గారైన బ్రదర్ ధర్మారావు గారి ఆరోగ్యం నిమిత్తం, నిత్య పూర్తి స్వస్థత, సిస్టర్ అరుణ భారతి తల్లిగారి ఆరోగ్యం, క్రమంగా జరుగుచున్న ఇబియస్, బిబియస్ నిమిత్తం ప్రార్థించండి.

**సికింద్రాబాద్ :**

జరిగిన బాయ్స్ గాస్పల్ ఈవెనింగ్ మరియు అటెండ్ అయిన 45 మంది డెలిగేట్స్ కొరకు, జరిగిన ఫాలో అప్, గర్ల్స్ గాస్పల్ ఈవెనింగ్‌కి అటెండ్ అయిన 10 మంది డెలిగేట్స్ కొరకు, జరిగిన ఇ–క్యాంప్ కొరకు, సిస్టర్ క్రిస్టీనా ట్రాన్సఫర్‌ను బట్టి, బ్రదర్ సుగుణాకర్ కుమారుడు క్లెమెంట్ ఆరోగ్యం బట్టి స్తుతించండి.

సిస్టర్ అర్చన ఉద్యోగం కొరకు, సిస్టర్ శశిభూషణి వివాహం కొరకు, జిఐడిఇ గర్ల్స్ హాస్టల్‌లో పర్మిషన్ కొరకు, బేగంపేట ఉమెన్స్ కాలేజీలో రెగ్యులర్ బైబిల్ స్టడీస్ నిమిత్తం ప్రార్థించండి.

**ఎల్.బి నగర్ :**

ఇసి క్యాంప్ కు అటెండ్ అయిన 9 మంది బాయ్స్ ముగ్గురు గర్ల్స్ ఒకరు దేవుని అంగీకరించుటను బట్టి, ఫాలో అప్, బ్రదర్ లోకేష్ కుటుంబానికి దేవుడు అనుగ్రహించిన కుమారుని బట్టి స్తుతించండి.

అక్టోబర్ 2 యుఇఎస్ఐ ప్రేయర్ డే కొరకు, అర్థవంతంగా, క్రమంగా బైబిల్ స్టడీస్ జరుగునట్లు, గ్రాడ్యుయేట్లు పరిచర్యలో చురుకుగా పాల్గొనునట్లు, సింగిల్ గ్రాడ్యుయేట్ల సెటిల్మెంట్ మరియు వివాహాల నిమిత్తం, సిస్టర్ అక్సా సుఖప్రసవం నిమిత్తం ప్రార్థించండి.

**సౌత్ తెలంగాణా**

రీజనల్ కో–ఆర్డినేటర్: సహో. వెంకన్న

డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: నల్గొండ – సహో. సి.హెచ్. రాబర్ట్

మహబూబ్‌నగర్ – సహో. వెంకస్వామి

స్టాఫ్: మహబూబ్‌నగర్ – సహో. ఓబులేసు

నల్గొండ – యన్. శ్రీనివాస్

గ్రాడ్యుయేట్ హెల్పర్:–సహో. జి. దేవేందర్, గద్వాల్

**కోదాడ :**

ఇసి – క్యాంప్ కు అటెండ్ అయిన 46 మంది గర్ల్స్ మరియు 52 మంది బాయ్స్, క్రీస్తును అంగీకరించిన స్టూడెంట్స్, స్టూడెంట్స్‌కు వచ్చిన మంచి రిజల్ట్స్‌ను బట్టి స్తుతించండి.

స్టూడెంట్స్ ఫాలోఅప్ కొరకు, లోకల్ గర్ల్ స్టూడెంట్స్ యాడ్ అగునట్లు, బిసి హాస్టల్ గర్ల్స్ కొరకు, బ్రదర్ హరికృష్ణ పెదనాన్న గారి ఆరోగ్యం నిమిత్తం, లోకల్ ఇబియస్ అర్థవంతంగా మరియు క్రమంగా జరుగునట్లు ప్రార్థించండి.

**మిర్యాలగూడ :**

సిస్టర్ రాణి మరియు సిస్టర్ మమతల సుఖప్రసవం బట్టి, ఇసికి అటెండ్ అయిన ఐదుగురు నూతన విద్యార్థుల కొరకై, జరిగిన ఫాలోఅప్ మీటింగ్ బట్టి స్తుతించండి.

ఎదుల్‌గూడ మరియు నాగార్జుననగర్‌లో జరుగుచున్న ఇబియస్ కొరకు, స్థానిక విద్యార్థులు డిటి క్యాంప్‌నకు అటెండ్ అగునట్లు, స్టూడెంట్స్ మరియు గ్రాడ్యుయేట్స్ అందరూ పరిచర్యలో చురుకుగా పాల్గొనునట్లు ప్రార్థించండి.

**జడ్చర్ల :**

క్రమంగా జరుగుచున్న బైబిల్ స్టడీస్, 1: 3 ప్రేయర్ సెల్స్, గ్రాడ్యుయేట్ల ఆత్మీయ ఎదుగుదల బట్టి, ఇసికి అటెండ్ అయిన ఇద్దరు బాయ్స్ మరియు ఇద్దరు గర్ల్స్‌ను బట్టి స్తుతించండి.

అక్టోబర్ 22న గాస్పల్ ఈవెనింగ్ కొరకు, బిబియస్ క్రమంగా జరుగునట్లు ప్రార్థించండి.

**నల్గొండ :**

ఇసి క్యాంప్‌కు అటెండ్ అయిన విద్యార్థులను బట్టి, క్రమంగా జరుగుతున్న ఇబియస్,బిబియస్, జరిగిన యుఇఎస్ఐ ఫార్మేషన్ డే, ప్రేయర్ వీక్ లను బట్టి స్తుతించండి.

గర్ల్స్ బైబిల్ స్టడీ రెగ్యులర్‌గా జరుగునట్లు, ఎస్‌టి, బిసి, శాంతినగర్, మర్రిగూడా, లైన్‌వాడ బైబిల్ స్టడీస్ క్రమంగా జరుగునట్లు, హుజూర్‌నగర్‌లో జరుగనున్న డిటి క్యాంప్ కొరకు, మంత్లీ కాంట్రిబ్యుషన్, అన్ ఎంప్లాయిడ్ గ్రాడ్యుయేట్ల కొరకు, ఎంజి యూనివర్సిటీలో జాయిన్ అగుచున్న నూతన విద్యార్థుల కొరకు ప్రార్థించండి.

**షాద్ నగర్ :**

జరుగుచున్న బైబిల్ స్టడీస్‌ను బట్టి స్తుతించండి. స్టెఫీ, రమ వివాహాల కొరకు, బ్రదర్ కృష్ణ ఆరోగ్యం నిమిత్తం ప్రార్థించండి.

## వార్తలు

– ఎడతెరిపి లేని వర్షాలకు సింగరేణి బొగ్గు గనుల్లో ఉత్పత్తి తగ్గిపోయింది. మొత్తం 45 గనుల నుండి సగటున రోజుకు 1.80లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి జరగాల్సి ఉండగా, వర్షాల ప్రభావంతో రోజుకు సగటున 1.40 లక్షల టన్నులు మాత్రమే ఉత్పత్తి అవుతుంది. 30 శాతం వరకు రోజు వారీ ఉత్పత్తి తగ్గిందని సింగరేణి సంస్థ అధికార వర్గాలు తెలిపారు.

– ఐరోపా ఖండంలోని జర్మనీ, నెదర్లాండ్స్, స్విట్జర్లాండ్ వంటి దేశాలలో గత ఏడాది కాలంగా ఆర్థిక వ్యవస్థపై విపరీతమైన ఒత్తిడి ఉండడంతో దాని ప్రభావం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్‌పై పడే అవకాశం ఉంది. అందుకు కారణం టిసియస్ ఏకీకృత విక్రయాల్లో మూడో వంతు ఈ ప్రాంతం నుంచి కావడం.

– అక్టోబరు 30 నుండి ఓపెన్ ఎస్సెస్సీ, ఇంటర్మీడియేట్ పరీక్షలను నిర్వహించనున్నట్లు తెలంగాణా ఓపెన్ స్కూల్ సొసైటీ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ పరీక్షలను నవంబర్ 11 వరకు నిర్వహిస్తామని పేర్కొంది.

– యల్.యల్.బిలో ప్రవేశాల కోసం ఈ నెల 10వ తేదీ నుండి సర్టిఫికేట్ల వెరిఫికేషన్, వెబ్ ఆప్షన్ల నిర్వహణకు ప్రవేశాల కమిటి చర్యలు చేపట్టింది. 10,11, 13 తేదీల్లో ప్రవేశాల కోసం సర్టిఫికేట్ల వెరిఫికేషన్, వెబ్ ఆప్షన్‌లు ఇచ్చుకోవచ్చని వెల్లడించారు.

## E&T Dept:Evangelism Resource Persons Training Program

**Brief Report:** Praise God for Sate Level EVANGELISM RESOURCE PERSONS TRAINING PROGRAM.Attended 67 deletes from all the district.

Region wise:ET-20,CT-15,ST-15,WT-9,NT-8 TOTAL-67.Everybody has learned & encouraged by teaching on

1.How to preach Gospel in Gospel Evenings & Christmas Programmes
2.How to teach in Personal Evangelism
3.How to teach in Followups after Gospel Evenings & Christmas Prog(with Topics)
4.How to teach Testimony AIM.
5.How to teach in 1:3 Prayer Cell.

and also God utilized the resource Persons to equip the delegates to trained as Resource Persons. for Gods glory.


**K.HARI BABU, SECRETARY**
E&T DEPARTMENT, UESI-TS.





– జీవితగాథ

# అమెరికా నుండి అలహాబాద్‌కు......




**డాక్టర్ శామ్ హిగ్గిన్ బోథం – రైతు బాంధవుడు, క్రీస్తు పరిచారకుడు**

**"Serve the land; Feed the hungry" Motto of SHUATS**

శతాబ్దం క్రితం తన యవ్వన ప్రాయంలో ఒక యువకుడు అమెరికా దేశం నుండి అలహాబాదు త్రివేణి సంగమ ప్రదేశానికి క్రీస్తు పరిచర్య నిమిత్తమై వచ్చాడు. అక్కడి వ్యవసాయానికి పనికిరాని నేలను, తక్కువ దిగుబడి నిచ్చే పశు సంపదను చూశాడు. అతడు ఆ ప్రాంతాన్ని క్షుణ్ణంగా పరిశీలించి ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబిస్తే అక్కడి ప్రజల స్థితిగతులలో మార్పు తేవచ్చని తలంచాడు. అతడే డాక్టర్ శామ్ హిగ్గిన్ బోథం. అలహాబాద్ రైతుల జీవితాలలో చైతన్యం తేవడం కోసం అతడు తన జీవితాన్ని అంకితమిచ్చాడు.

**భారతదేశానికి మిషనరీగా ప్రయాణం :**

అలహాబాద్ అగ్రికల్చరల్ కళాశాల స్థాపకుడు శామ్ హిగ్గిన్ బోథం (Sam Higginbottom). అతడు 1874లో ఇంగ్లండ్‌లోని గ్రామీణ ప్రాంతంలోని ఒక సామాన్య కుటుంబంలో జన్మించాడు. పాలు అమ్ముట మరియు ఇతర చిన్న చిన్న వ్యాపారాల ద్వారా తన స్వంత పోషణను కొనసాగిస్తూ అతడు విద్యను అభ్యసించాడు. ఆ తరువాత అతడు అమెరికా దేశానికి వెళ్లి మిషనరీ కావాలన్న ధ్యేయంతో వేదాంత విద్యను అభ్యసించాడు. అతడు లాటిన్ అమెరికాకు, చైనా లోని కొన్ని ప్రదేశాలకు సువార్త పరిచారకునిగా వెళ్ళాడు. కాని అనుకోకుండా తాను సభ్యునిగా ఉన్న ప్రెస్బిటేరియన్ సంఘము అతనిని ఇండియా దేశానికి పంపారు. మొదటిగా అతడు ప్రస్తుతం ఉత్తరప్రదేశ్‌లో ఉన్న ఎతా (Etah) అనే ప్రదేశానికి వచ్చాడు. అక్కడి నుండి గంగా, యమునా సంగమ ప్రదేశంలో ఉన్న అలహాబాద్ క్రిస్టియన్ కళాశాలలో ఎకనామిక్స్ బోధకునిగా చేరాడు. అతడు బోధన మీద దృష్టి పెడుతూనే ఆ చుట్టుప్రక్కల గ్రామాలలో ఉన్న పేదరికాన్ని మరియు అక్కడి వారు పాటిస్తున్న తక్కువ ఆదాయాన్నిచ్చే వ్యవసాయ పద్ధతులను అతడు గమనించసాగాడు. భారత దేశపు రైతుల బాధలను తీర్చడానికే దేవుడు తనను ఆ ప్రదేశానికి తీసుకు వచ్చాడని అర్థం చేసుకున్నాడు. అతడు ఆ సంగమ ప్రదేశంలో 'నైని' అనే ప్రాంతంలో ఒక అగ్రికల్చరల్ సంస్థను అతని భార్య ఎతెలిండ్ (Ethelind) సహకారంతో స్థాపించాడు. అక్కడ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్, డైరీ టెక్నాలజీ, యానిమల్ హస్బెండరీ మరియు ఎక్కువ దిగుబడినిచ్చే వ్యవసాయ పద్ధతులను బోధించే ఫార్మ్ మానేజ్‌మెంట్ కోర్సులను బోధనాంశాలుగా చేర్చారు.

**మంచి సమరయుడు :**

డాక్టర్ శామ్ ఆ చుట్టు ప్రక్కల గ్రామాల వారికి త్వరలోనే సుపరిచితుడయ్యాడు. అతడు వారి పురాతన వ్యవసాయ పద్ధతులను గమనించాడు. దాని ద్వారా తక్కువ దిగుబడి రావడం వలన వారు పేదరికంలో మగ్గుతున్నారని తలంచాడు. నగరాలలోని క్రైస్తవులకు, గ్రామాలలోని క్రైస్తవులకు గల వ్యత్యాసాన్ని పరిశీలించాడు. 1909వ సంవత్సరాంతానికి ఒక అగ్రికల్చర్ కళాశాలను గ్రామాలలోని విద్యార్థుల కొరకై నెలకొల్పాడు. అయితే ఆ కళాశాల నెలకొల్పడం అంత సులభం కాలేదు. అతడి సుదీర్ఘ పరిశోధన, ఎకనామిక్స్ మరియు అగ్రికల్చరల్ అంశాలలో విషయ పరిజ్ఞానం మరియు కల్నల్ హడ్సన్ అనే నైని జైలు అధికారి యొక్క సహాయంతో ఆ కళాశాలను నెలకొల్పగలిగాడు. 1910లో కొన్ని క్రైస్తవ సంఘాల సహకారంతో, ఆధునిక పద్ధతులలో వ్యవసాయం చేయడం వలన ఇండియా త్వరితగతిన అభివృద్ధి చెందుతుందని ఆ ప్రాంతాల వారికి వివరించగలిగాడు. వ్యవసాయంలో నూతన పద్ధతులు, చీడ పురుగుల నుండి విముక్తి కలిగించే ఎక్కువ దిగుబడి నిచ్చే విత్తనాలు, అభివృద్ధి పరిచిన ఫార్మ్ ఇంప్లిమెంట్స్ మరియు అవగాహనా సదస్సుల ద్వారా డాక్టర్ శామ్ నాయకత్వంలో రైతులకు శిక్షణ ఇవ్వడం ప్రారంభమయ్యింది.

**మిషనరీ పరిచర్యలో ముందుకు :**

బైబిల్ బోధకునిగా డాక్టర్ శామ్ అమెరికా దేశంలో ఉన్నత విద్యను పొంది అలహాబాదునకు ఎకనామిక్స్ బోధించుటకు వచ్చిన సమయానికి అతని వయస్సు 30 సంవత్సరాల లోపే. వ్యవసాయ విద్యకు సంబంధించిన విషయ పరిజ్ఞానం ఎక్కువగా లేదు. అతనికి తన కుటుంబ పోషణ భారం కూడా ఉంది. కాని అతని భార్య ఎతెలిండ్ ఈ విషయంలో అతనికి సంపూర్ణ సహకారాన్ని ఇచ్చింది. అతడు ఒహాయో (Ohio) రాష్ట్రంలోని అగ్రికల్చరల్ కళాశాలలో చేరి అగ్రికల్చర్ మరియు యానిమల్ హస్బెండరీలో డిగ్రీని పూర్తిచేసాడు. అతనికి తాను అనుకున్న కళాశాలను స్థాపించాలంటే ఆర్థిక అవసరత కూడా వున్నది కనుక అమెరికాలో వున్న స్నేహితులకు, వివిధ సంఘాల వారికి ఇండియాలోని పరిస్థితులను వివరించి విరాళాలను సేకరించాడు. అనేకులు స్పందించి అతనికి "మాకు బదులుగా ఆ దేశంలో వీటిని ఉపయోగించండి" అని ధనసహాయం చేశారు. అతడు ఇద్దరు అగ్రికల్చరల్ నిపుణులను కూడా ఇండియాకు తనతోపాటు వచ్చి సహకరించవలసినదిగా కోరాడు.

**వ్యవసాయ కళాశాల ప్రారంభం:**

డాక్టర్ శామ్ 125 హెక్టార్ ఎకరాల బీడు భూమిని కొనుగోలు చేశాడు. 8 సంవత్సరాల తరువాత ఆ భూమి ఎంతో సారవంతంగా, వ్యవసాయానికి అనుకూలంగా తయారు చేయబడింది. కళాశాలలో చేరిన విద్యార్థులు ప్రయోగాత్మకంగా నేర్చుకోడానికి ఆ పొలాన్ని ఉపయోగించారు. చుట్టుప్రక్కల రైతులకు కూడా వ్యవసాయ పద్ధతులు తెలుసుకోవాలనే ఉత్సాహం కలిగింది. ఆ విధంగా అలహాబాద్ అగ్రికల్చరల్ ఇన్స్టిట్యూట్ (AAI) ఒక వ్యక్తి యొక్క ఆకాంక్ష మరియు సేవ చేయాలనే తపనతో ఆరంభమయ్యింది. ప్రారంభంలో తన గృహంలోని వరండాలోనే తరుగతి గదులను కొనసాగించారు. అతడు అనేక పర్యాయాలు అమెరికా దేశానికి వెళ్లి విరాళాలను సేకరించి ఆ సంస్థను అభివృద్ధి చేశాడు. 1914లో ప్రభుత్వము ఆ సంస్థకు రికగ్నిషన్ మరియు సంవత్సర పోషణ రు.20,000 లను ఇవ్వడానికి అంగీకరించింది. 1926లో AAI క్రిస్టియన్ కాలేజీతో కలిసి స్వయంప్రతిపత్తి కలిగిన కళాశాలగా రూపుదిద్దుకుంది. వ్యవసాయంలో అనేక నూతన కోర్సులను, వ్యవసాయ ఇంజనీరింగ్ విద్యనూ బోధించసాగారు. ఎక్కువ దిగుబడి నిచ్చే పాడి ఆవుల ఉత్పత్తి, మేలురకమైన విత్తనాలు, మంచి దిగుబడి ఇచ్చే సేంద్రియ ఎరువులు ఆ సంస్థ ద్వారా అందించి వ్యవసాయ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. అతని మార్గదర్శకంలో ప్రొఫెసర్ మేసన్ వా (Mason Vagh) అగ్రికల్చర్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ను నెలకొల్పాడు. వారు అనేకమైన వ్యవసాయ పనిముట్లను తయారుచేసారు. "జమున పార్ పరియోజన" అని పిలువబడే గ్రామ స్థాయి పనివారిని ఎన్నుకొనే నూతన పథకాన్ని భారతదేశంలో మొదటిగా ప్రారంభించారు. 1950 వ సంవత్సరంలో AAIకు క్రైస్తవ విద్యాసంస్థగా జాతీయ హోదా ఇవ్వబడింది.

**నెరవేరిన సంకల్పం :**

నలభై సంవత్సరాలు భారతదేశంలో సేవ చేసి, పదవీ విరమణ అనంతరం 1945వ సంవత్సరంలో అమెరికా దేశానికి తిరిగి వెళ్ళిన డాక్టర్ శామ్ రెండేళ్ళ తరువాత భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సందర్భంలో "భారత దేశం ప్రపంచ ప్రజలందరిలో గొప్ప ప్రభుత్వంగా వుండి సముచిత స్థానంలో ఉండగలదని కోరుకుంటున్నాను. ఇండియా దేశపు గతం కంటే భవిష్యత్తు ఇంకా సౌభాగ్యవంతంగా ఉంటుందని ఆశిస్తున్నాను. మానవ జీవితాలను వ్యర్థ పరిచే అన్ని విధానాలను నేను వ్యతిరేకిస్తాను. వాటిని ప్రపంచానికి బలపరిచే గొప్ప సంపదగా మార్చాలని కోరుకుంటున్నాను" అని పలికారు. అతడు పదవీ విరమణ చేసినప్పటికీ అతనిలోని భారతదేశానికి సేవలందించాలనే దీక్ష తగ్గలేదు. భారతదేశం తన పంచవర్ష ప్రణాళికలో వ్యవసాయానికి అగ్రస్థానం కల్పించడం పట్ల ఎంతో సంతోషించాడు. 1958లో తానూ మరణించే సమయం వరకు భారత దేశ వ్యవసాయ పనులను గూర్చి ఇండియాకు వచ్చే మిషనరీల ద్వారా తెలుసుకుంటూనే ఉన్నారు. భారత దేశానికి వచ్చే మిషనరీలు అగ్రికల్చర్ ట్రైనింగ్ కూడా అయి వుంటే మంచిదని ఆ విధంగా ఒక క్రైస్తవ శిక్షణ సంస్థ అవసరమని ఆయన సూచించారు. హిగ్గిన్ బోథం తన పరిచర్య గురించిన వివరాలను 1921లో మరియు తన ఆత్మకథను 1949లో రచించి ప్రచురించారు. ఆయనకు మహాత్మాగాంధీ మరియు జవహర్ లాల్ నెహ్రూ వంటి ప్రముఖులు మిత్రులుగా ఉండేవారు.

**ముగింపు :**

డాక్టర్ శామ్ హిగ్గిన్ బోథంకు సంస్మరణార్థం 2009లో అలహాబాద్ అగ్రికల్చరల్ ఇన్స్టిట్యూట్ను శామ్ హిగ్గిన్ బోథం యూనివర్సిటీ ఆఫ్ అగ్రికల్చర్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ (SHUATS) అని నామకరణం చేశారు. అభివృద్ధి చెందని దేశాల కోసం పాటుబడిన అమెరికా ప్రతినిధిగా డాక్టర్ శామ్ హిగ్గిన్ బోథం కీర్తి చిరస్థాయిగా నిలిచిపోతుంది.


(పై వ్యాసము ఇంటర్నెట్ వనరుల ఆధారంగా సేకరించబడింది.)


**– సిస్టర్ రూత్ వినయ్, రంగారెడ్డి జిల్లా.**

# PRISM

## (Planning, Reporting and information Service Manager)

- **PRISM** is UESI's technology platform that **primarily**
  - Assists local leaders with a standardized planning framework
  - Provides local leaders with mechanisms to report their ministry efforts and outcomes (and consequently, self-govern ministry)
  - Allows leaders at various levels in the org. hierarchy to review ministry progress through aggregate data in downloadable spreadsheets
- PRISM in a nutshell:
  - Planning & Reporting System.
  - For Review & Analysis
  - Its helps for Local Field ministry planning activity.
  - It helps for Zone, District, Region, State & National
  - Accessible to Local EU committee members, Senior Advisors & EGF Members







**PRISM** Address: [www.uesiprism.net](http://www.uesiprism.net)

**Step 1: Registration**

First Register for username & password

Click on "**Click here to register and open a PRISM account**"




Add your Responsibilities hold in your local committee or elsewhere in the organization.

**Step 2: User Activation**

After Registering and submitting, PRISM system sends an automated email to the **user's registered email id.** This mail will carry a clickable link which will be used by the user to activate his/her account.

After successful activation the system sends the registration request to an appropriate approver and notifies by email both approver and the user.

**Step 3: Approver approves**


Once the registration request is approved, the user may login to PRISM at www. uesiprism.net and start using the system.

Go to My Units landing page

Click on ICEU Drop Down – Elaborate on the main module which will help to update


In drop down Menu you can see:

1. Update Bible Study cell
2. Update Programs
3. Upload Minutes of the meeting
4. Annual Plan and outcomes
5. View Committee details
6. View Member Details





**Click on Current year (2019-2020)**


Add New Cell Evangelistic or Believers Bible Study




PRISM
Planning, Reporting & Information Services Manager
Welcome Prakash Rapaka | Help | FAQ | Logout
Home
My Profile
My Units
My Reports
My UESI
Pending Actions
Cells - Vanasdhalipuram ICEU
Current Year(2019-2020)
Previous Year(2018-2019)
Add New Cell
Edit



Edit Details For Vanasthalipuram Cell
Update Cell Information for Plan Period From 01/04/2019 To 31/03/2020


PRISM Training Manual_CMTC2016(colour).pdf
Open with
Data captured at an Evangelistic Bible Study (EBS)
Details For NIFT Cell
EU Cell Information for Plan Period From 01/07/2015 To 30/06/2016
These data maintained at the cell level flow seamlessly into the Annual Report






**Update Programmes:**

Click on Add A New Programmes



For completed programmes if the status is changed to complete Report page will open as below







PUZZLE

## అక్టోబర్ - 2019 హబక్కూకు (1-3 అధ్యాయాలు)




**అడ్డం:**

2. దేవుని కనుదృష్టి ఎటువంటిది?
5. పూయలేని ఫలించలేని కాపులేని ఫలవృక్షములు ఏమిటి?
8. దేవునికి మొక్కుపెట్టుచున్నవి వాటికి ప్రత్యుత్తర మిచ్చుచున్నవి ఏమిటి?
9. దర్శన విషయమును గురించి స్పష్టముగా వ్రాయవలసిన వస్తువు ఏది?

**నిలువు:**

1. పరిస్థితులను చూసినప్పుడు నిరర్థకమైనట్లుగా కనిపిస్తున్నదేమిటి?
3. ఉద్రేకము కలిగి ప్రవర్తించిన జనాంగము ఏది?
4. దేవునికి మనుష్యులకు మధ్య వార్తాహరుడు ఎవరు?
6. మన పరిస్థితులు అనుకూలంగా ఉన్నప్పుడు దేవుడు మనకు ఎలాంటివాడు?
7. దేవునికి అర్పించవలసిన బలులను దేనికి అర్పించుచున్నారు?

– సహోదరి త్రివేణి శ్రీను, రామాంతపూర్

## సెప్టెంబరు '19 పజిల్ జవాబులు

**నిలువు**

2. నోఅమోను (3:8)
3. కపెర్నహూము
4. నైలు నది (3:8)
7. రథభూషణములు (2:3)
8. సన్హెరీబు

**అడ్డం**

1. లెబానోను (1:4)
5. కాడిమ్రాను (1:13)
6. నరహత్య చేసిన పట్టణము (3:1)
9. ఆశ్రయదుర్గము (1:7)
10. బబులోనీయులు

**విజేతలు**

1. సంతోష ఇమ్మానుయేలు, సంగారెడ్డి

## పరిచయం



పేరు : కె. జాన్ భూషణం

విద్యార్హతలు : యం.టెక్

పుట్టినతేది : 30-03-1982

అనుభవం : ఇంజనీరింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్

సతీమణి పేరు: ఆర్. గ్రేస్ గీతిక, ఎ.ఒ., ఎల్.ఐ.సి

వ్యాసాంగం : చదరంగం, గృహనిర్వహణ

బలాలు : సహ విశ్వాసులతో సత్సంబంధాలు కలిగి ఉండుట, బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించుటలో ఉత్సాహం, ప్రార్థనా జీవితం:

ఇష్టమైనవి : బనానా చిప్స్, రొయ్యల కర్రీ

ప్రస్తుత బాధ్యత : యు.ఇ.యస్.ఐ. – తెలంగాణా రాష్ట్ర కార్యలయంలో ఆఫీసు స్టాఫ్

# TREASURER'S REPORT

## కోశాధికారి కలం నుండి.....

ప్రియమైన UESI - TS సభ్యులందరికి ప్రభుక్రీస్తు నామములో శుభములు.

దేవుని మహా కృపను బట్టి Treasurers Conference – 2019 ఎంతో అర్ధవంతంగా, దేవునికి మహిమకరంగా జరిగింది, 60 మందికి పైగా పలు EU / EGFల కోశాధికారులు ఈ సమావేశములో పాల్గొన్నారు మరియు అన్నీ sessions ఎంతో ఉపయోగకారముగా ఉన్నవి. ముఖ్యముగా ఈ క్రింద ఇవ్వబడిన నిర్ణయాలు తీసుకోవడము జరిగింది

1. పెరిగిన బడ్జెట్‌కు తగిన విధముగా అన్నీ EU / EGFలు కనీసము 25% పెంచవలసినదిగా, మరియు క్రమము తప్పకుండ పంపించాలని కోరడమైనది.
2. అన్నీ EU / EGFలు సంవత్సరములో ఒక్కసారైనా వారి లోకల్ అకౌంట్స్‌ని మొత్తము ఖాళీ చేసి స్టేట్‌కి నేషనల్‌కి పంపించాలి అని తీర్మానించడమైనది.
3. 'విద్యార్థి వెలుగు' మ్యాగజైన్ self sufficient అవ్వడానికి దాదాపుగా Rs.20లక్షలకు నిధిని పెంచాలని
4. అన్నీ EU / EGF అకౌంట్స్‌ని తప్పనిసరిగా ప్రతి సంవత్సరము ఆడిటింగ్ చేయాలనీ,
5. ప్రతి EU / EGF సభ్యుడు కూడా ఈ ప్రత్యేకమైన "Gift of Giving" పరిచర్యలో పాలుపంచుకునేలా పురికొల్పాలని, సమావేశములో తీసుకున్న ఈ నిర్ణయాలు తప్పకుండ అమలు జరుగులాగున ప్రతి ఒక్కరు ప్రార్థించాలని మనవి.

**స్తుతించండి :**

1. స్టాఫ్‌కు సకాలములో 100% జీతములు ఇవ్వగలిగిన దాన్ని బట్టి
2. UESI - TS పబ్లికేషన్ ట్రస్ట్‌కి ప్రత్యేకమైన అకౌంట్‌ని Canara బ్యాంకులో ఓపెన్ చేయబడిన దాన్ని బట్టి

**ప్రార్థించండి :**

1. ప్రతి నెల బడ్జెట్ రూ. 7.7 లక్షల కొరకు, నూతన బడ్జెట్‌కు తగిన విధముగా అన్ని EU, EGF లు స్పందించులాగున
2. ఇప్పటివరకు మిగిలివున్న కొరత Rs.1,82,000 కొరకు
3. స్టడీ సెంటర్ 2nd & 3rd Phase నిర్మాణ పనులు మరల మొదలుపెట్టులాగున మరియు పూర్తి చేయడానికి అవసరమైన Rs.62,00,000 గురించి.

ప్రశ్న : 'విద్యార్థి వెలుగు' Subscriptions, ఆత్మీయ పుస్తకాలకు చెల్లించవలసిన రుసుముని ఏ అకౌంట్‌కి పంపించాలి ?

జవాబు : నూతనముగా కెనరా బ్యాంకులో open చేయబడిన పబ్లికేషన్ ట్రస్ట్ అకౌంట్‌కి పంపించి వెంటనే మన అకౌంటెంట్‌కి తెలియజేయగలరు.


ఇట్లు,
క్రీస్తులోమీ సహోదరుడు,
D. Anil Kumar
డి. అనీల్ కుమార్

| UESI - TS MONTHLY REQUIREMENT - Rs. 7.7 Lacs. | | | |
|---|---|---|---|
| September'19 | | | |
| RECEIPTS | Rs. | PAYMENTS | Rs. |
| General Contribution | 5,42,493 | Field Staff Salaries | 4,46,330 |
| Staff Support | 61,900 | Office Staff Salaries | 55,575 |
| UESI | 1,71,970 | Camps & Conferences | 6,330 |
| | | Office Rent | 12,800 |
| Deficit | 1,81,808 | Repairs & Maintenance | 22,880 |
| | | Staff Training | 20,000 |
| | | UESI | 1,96,970 |
| | | Bihar | 16,000 |
| | | NEGF | 3,000 |
| | | Previous Month's Deficit | 1,78,286 |
| Total | 9,58,171 | Total | 9,58,171 |

# ఆ స్తెఫను ఎక్కడ ?



అనుదిన పరిచర్యలో ఏర్పడింది ఒక కొరత
విధవరాండ్రకు ఆహారం పంచేవారి అవసరత
వారు మంచి పేరు కలిగి నింపబడాలి ఆత్మతో, జ్ఞానముతో
పరిశుద్ధాత్మతో, విశ్వాసముతో నిండిన స్తెఫను ఎంపికయ్యాడు ఈ బాధ్యతతో
దేవుని వాక్యము ప్రబలమవుతున్న రోజులవి
శిష్యుల సంఖ్య విస్తరిస్తున్న కాలమది
యాజకులు సైతం విశ్వసిస్తున్న సమయమది
కృపతోను, బలముతోను నిండిన స్తెఫను ద్వారా
మహత్కార్యములు, సూచకక్రియలు జరుగుతున్న దినములవి
అసూయతో, ఆసియ నుండి, కిలికియ నుండి వచ్చారు కొందరు
మాటలాడారు, తర్కించారు. కానీ అతడు అగపరచిన జ్ఞానాన్ని
అతనిని ప్రేరేపించిన ఆత్మను ఎదురించలేకపోయారు
చివరికి మహాసభలో నిలువ బెట్టారు
అబద్ధపు సాక్షులను కుదుర్చుకున్నారు
దేవునికి, మోషేకు వ్యతిరేకంగా దూషణ మాటలు పలికాడన్నారు
ధర్మశాస్త్ర విరోధియన్నారు. అతనివైపు తేరి చూశారు
దేవదూత వంటి ముఖాన్ని చూసి కంగుతిన్నారు.
ఈ మాటలు నిజమేనా, ప్రశ్నించింది ప్రధాన యజమాని స్వరం
సహోదరులారా, తండ్రులారా అంటూ మొదలైంది ప్రసంగం
పితరుడైన అబ్రాహాముతో ప్రారంభమైంది అతని తర్కం
ఇస్సాకు, యాకోబు, మోషేల ద్వారా సాగింది ఆ పయనం
ముష్కరులారా, అంటూ గద్దించింది ఆ వైనం
కోపంతో మండిపడ్డారు, పండ్లు కొరికారు
దేవుని దర్శనం గూర్చి వినగానే చెవులు మూసుకున్నారు
వెలుపలికి వెళ్ళగొట్టారు, రాళ్ళు రువ్వారు
ప్రభువా వారి మీద పాపము మోపకమంటూ
మోకాళ్ళూనాడు, నేలకొరిగాడు
అబ్బురపరిచే ఆ జ్ఞానం, తిరుగులేని తెగింపు
మొక్కవోని ఈ ధైర్యం, మడమతిప్పని ఆ శిష్యరికం,
అంతకుమించి, క్రీస్తు యేసునకు కలిగిన యీ మనస్సు



నీలో ఉందా ? ఆస్తెఫను ఎక్కడ ?

– సహోదరి డా. డి. మెర్సీసుజాత, ఓ.యు. జోన్.

Edited Printed and Published by Mr. Sudhir Kumar Gaddam for UESI-TS Publication Trust, Flat No.107, Archana Enclave, Near Mahindra Hills Cross Road, East Marredpally, Secunderabad-500026 and Printed at Marvellous Printers, Nallakunta, Hyderabad.